పత్రికతో.. మార్పులు

APTEL/25/A1880

# TN తెలుగు న్యూస్

మా కలం మీ గళం.. సామాన్యుని గుండె చప్పుడు..

దిన పత్రిక

సంపుటి : 1 సంచిక : 749 పబ్లిషర్స్ & చీఫ్ ఎడిటర్ : యన్. కృష్ణారావు ఎడిటర్ : ఎస్. మస్తాన్ ఆదివారం 18.10.2026 పేజీలు : 8 వెల : 4/-



## మోహన్ యాదవ్‌తో చంద్రబాబు భేటీ

### ఏపీ ప్రగతిపై చర్చ

- సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి
- అమరావతి నిర్మాణం, రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలపై వివరించిన చంద్రబాబు
- మోహన్ యాదవ్‌కు స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి నారా లోకేశ్
- మధ్యప్రదేశ్ సీఎంకు తన యువగళం పాదయాత్ర పుస్తకాన్ని అందించిన లోకేశ్
- తన పాదయాత్ర అనుభవాలను మోహన్ యాదవ్‌తో పంచుకున్న నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తరువాయి 2లో

## హైదరాబాద్‌లో ఈడీ దాడులు..

## ఆన్‌లైన్ గేమింగ్ గుట్టురట్టు!



- హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు
- అక్టోబర్ 13న 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు
- దుబాయ్ కేంద్రంగా బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు గుర్తింపు
- షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా నిధులను విదేశాలకు తరలిస్తున్నట్లు వెల్లడి
- కేసుతో సంబంధం ఉన్న పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఈడీ 2లో

## పిల్లలకు ఇంటర్నెట్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు

- పిల్లలకూ ఇంటర్నెట్ వినియోగ హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- ఆర్టికల్ 21, 19(1)(a) కింద ప్రాథమిక హక్కుల రక్షణ ఉంటుందని వ్యాఖ్య 2లో



एफएसएसएआई
fssai

### బిస్కెట్లలో పశువుల దాణా

## సంస్థపై FSSAI కొరడా

- ప్రియగోల్డ్ బిస్కెట్లలో పశువుల దాణా వాడినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆరోపణ
- తయారీ సంస్థ సూర్య ఫుడ్ అండ్ ఆగ్రోపై ప్రాసిక్యూషన్‌కు ఆదేశం
- తనిఖీల్లో పరిశుభ్రతా లోపాలు, ఇతర ఉల్లంఘనలు గుర్తింపు
- ఇప్పటికే కంపెనీ ఫుడ్ సేఫ్టీ లైసెన్స్‌ను రద్దు చేసిన అధికారులు
- దొడ్ల డెయిరీతో సహా పలు సంస్థలపైనా చర్యలు తీసుకున్న ఎఫ్ఎస్ఎస్ఏఐ

దేశవ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిన 'ప్రియగోల్డ్' బిస్కెట్ల తయారీలో పశువుల దాణా వినియోగిస్తున్నట్లు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సంచ తరువాయి 2లో

## భారత్ వైపు నేపాల్ చూపు..

## బలేన్ షా పర్యటనపై ఆసక్తి!

- బాలేంద్ర షా నవంబరు 22 లేదా 23న భారత్‌కు వచ్చే అవకాశం
- పునర్నిర్మాణానికి భారీ ఆర్థిక సాయం కోరుతున్న నేపాల్
- సరిహద్దు వివాదాలు, వాణిజ్య ఒప్పందంపై చర్చలు
- మూడు కొత్త విమాన ప్రవేశ మార్గాలకు అనుమతి కోరుతున్న నేపాల్
- మూడు ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చించే అవకాశం

నేపాల్ ప్రధాని బాలేంద్ర షా భారత్ పర్యటనకు సిద్ధమవుతున్నారు. నవంబరు 22 లేదా 23 తేదీన ఆయన న్యూఢిల్లీకి వచ్చే అవకాశముంది. ఈ పర్యటనలో భారత్ నుంచి భారీ ఆర్థిక సాయం పొందడమే ప్రధాన లక్ష్యంగా నేపాల్ ప్రభుత్వం



అడుగులు వేస్తోంది. దీంతో పాటు సరిహద్దు వివాదాలు, వాణిజ్యం, విమాన మార్గాలు, జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చించాలని భావిస్తోంది. ఆగస్టు 26న నేపాల్‌లో వచ్చిన భారీ వరదలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. దాదాపు 1,500 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 5,000 మందికి పైగా ఆచూకీ తెలియడం లేదు. రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ కేంద్రాలు దెబ్బతిన్నాయి. తరువాయి 2లో

## తెలంగాణకు వర్ష సూచన..

## పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక!



- ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలుల హెచ్చరిక
- ఉత్తర తమిళనాడు తీరం పై కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- హైదరాబాద్ సహా అనేక జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ

తెలంగాణలో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి తరువాయి 2లో



### లండన్‌లో మోదీకి 2లో

## ఎన్నారైల భారీ మద్దతు

- భారత్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని ఖండించిన ఎన్నారైలు
- విమర్శలుంటే కోర్టులకు వెళ్లాలని, దేశ పరువు తీయొద్దని హితవు
- ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి మద్దతిస్తున్నామన్న ప్రవాసీయులు
- భారత్ వ్యతిరేక శక్తులతో కలవొద్దంటూ విద్యార్థులకు 'రీచ్ ఇండియా' సూచన

## హెచ్-1బీ..

## నిపుణులకు కొత్త కష్టాలు




- ఈఏడీ 540 రోజుల ఆటోమేటిక్ పొడిగింపును రద్దు చేస్తూ అమెరికా నిర్ణయం
- హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములపై ఈ నిబంధన ప్రభావం అధికం
- గడువులోగా ఈఏడీ రెన్యూవల్ కాకపోతే ఉద్యోగం నిలిపివేయాల్సిందేనని స్పష్టీకరణ 2లో

# మోహన్ యాదవ్‌తో చంద్రబాబు భేటీ: ఏపీ ప్రగతిపై చర్చ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా ఈ భేటీ సాగింది. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం సహా రాష్ట్రంలో తాము చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి చంద్రబాబు, మోహన్ యాదవ్‌కు సమగ్రంగా వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించిన తన విజన్, ప్రణాళికలను ఆయనతో పంచుకున్నారు. అంతకుముందు, ముఖ్యమంత్రి నివాసానికి విచ్చేసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌కు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ భేటీలో లోకేశ్ కూడా పాలుపంచుకున్నారు. తాను ఇటీవలే పూర్తిచేసిన 'యువగళం' పాదయాత్ర విశేషాలతో కూడిన పుస్తకాన్ని ఆయన మోహన్ యాదవ్‌కు బహూకరించారు. తన పాదయాత్ర అనుభవాలను, ప్రజల నుంచి వచ్చిన స్పందనను, రాష్ట్ర సమస్యలపై తాను చేసిన అధ్యయనాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి లోకేశ్ వివరించారు.





భారత్ వైపు నేపాల్ చూపు..

## బలేన్ షా పర్యటనపై ఆసక్తి!

నేపాల్ ప్రధాని బాలేంద్ర షా భారత్ పర్యటనకు సిద్ధమవుతున్నారు. నవంబరు 22 లేదా 23 తేదీన ఆయన న్యూఢిల్లీకి వచ్చే అవకాశముంది. ఈ పర్యటనలో భారత్ నుంచి భారీ ఆర్థిక సాయం పొందడమే ప్రధాన లక్ష్యంగా నేపాల్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీంతో పాటు సరిహద్దు వివాదాలు, వాణిజ్యం, విమాన మార్గాలు, జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చించాలని భావిస్తోంది. ఆగస్టు 26న నేపాల్‌లో వచ్చిన భారీ వరదలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. దాదాపు 1,500 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 5,000 మందికి పైగా ఆచూకీ తెలియడం లేదు. రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ కేంద్రాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో పునర్నిర్మాణ పనుల కోసం భారత్ నుంచి భారీ సాయాన్ని నేపాల్ కోరుతోంది. తక్కువ షరతులతో నిధులు అందించాలని ఆశిస్తోంది. లిపులేఖ్, కాలాపానీ, లింపియధురా ప్రాంతాలపై కొనసాగుతున్న వివాదాన్ని కూడా నేపాల్ ప్రస్తావించనున్నట్లు సమాచారం. భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ముందుగానే సమీక్షించాలని కోరుతోంది. భారత ప్రమాణాల సంస్థ (బీఐఎస్) ధ్రువీకరణ నిబంధనల వల్ల తమ దేశ ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరుతోంది. ప్రస్తుతం నేపాల్‌కు వచ్చే అంతర్జాతీయ విమానాల్లో ఎక్కువ శాతం సిమరా మార్గం మీదుగానే ప్రవేశిస్తున్నాయి. దీంతో రద్దీ పెరుగుతోంది. జనక్‌పుర్, భైరహవా, నేపాల్‌గంజ్ మీదుగా కొత్త విమాన ప్రవేశ మార్గాలకు అనుమతి ఇవ్వాలని నేపాల్ కోరుతోంది. భద్రతా కారణాలతో భారత్ ఈ ప్రతిపాదనపై ఆచితూచి వ్యవహరిస్తోంది. 750 మెగావాట్ల వెస్ట్ సేతి, 480 మెగావాట్ల ఫుకోట్ కర్ణాలి, 450 మెగావాట్ల సేతి రివర్ 6 ప్రాజెక్టులపై చర్చించే అవకాశముంది. భారత్ సాయంతో నిర్మించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఈ పర్యటనలో ప్రారంభించనున్నారు. వరదల తర్వాత పునరుద్ధరణ పనులకు భారత్ గ్రాంట్లు, రాయితీ రుణాలు అందించాలని నేపాల్ కోరుతోంది.

## హైదరాబాద్‌లో ఈడీ దాడులు.. ఆన్‌లైన్ గేమింగ్ గుట్టురట్టు!

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్, సైబర్ ఫ్రాడ్ సిండికేట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి ఉక్కుపాదం మోపింది. హైదరాబాద్, ముంబై, పుణే, మెహసానా, సూరత్ నగరాల్లోని 20 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సోదాల్లో మనీలాండరింగ్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని గుర్తించినట్లు ఈడీ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 13న నిర్వహించిన ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర సాక్ష్యాధారాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (PMLA) కింద, ఈ కేసుతో సంబంధం ఉన్న పలు సంస్థలు, వ్యక్తుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు పేర్కొంది. "ఆల్ ప్యానెల్ ఎక్స్చేంజ్", "MGM91" అనే ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రజల నుంచి డబ్బు డిపాజిట్ చేయించుకుని మోసం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో భాగంగా గతంలో పుణె, ముంబై, బెంగళూరు నగరాల్లో సోదాలు జరిపిన అధికారులు, ఎడ్సమ్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రామ్ యూ రాంధానిని అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. బాధితుల నుంచి సేకరించిన నిధులను రాంధానికి చెందిన పుణె సంస్థ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించినట్లు దర్యాప్తులో తేలింది. రాంధాని సంస్థ "ఐపైసా" (iPaisa) అనే ప్రత్యేక పేమెంట్ ప్లాట్‌ఫామ్‌ను సృష్టించి, దాని ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ ఆపరేటర్ల కోసం 200కు పైగా షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా లావాదేవీలు నడిపినట్లు ఈడీ గుర్తించింది. ఈ బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు దుబాయ్ కేంద్రంగా సాగుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ అక్రమ లావాదేవీలకు, నిధుల మళ్లింపునకు కొన్ని సహకార బ్యాంకులు కూడా సహకరించినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా సంపాదించిన డబ్బును మూడు మార్గాల్లో దేశం దాటించినట్లు గుర్తించారు. వాణిజ్య లావాదేవీల ముసుగులో ఓవర్ ఇన్వాయిసింగ్ ద్వారా, ఏపీఎంసీ యూనిట్ల పేరుతో తెరిచిన మ్యూల్ ఖాతాల నుంచి నగదు విత్‌డ్రా చేయడం ద్వారా, చివరిగా క్రిప్టో కరెన్సీ రూపంలోకి మార్చి విదేశాలకు తరలించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది.

## బిస్కెట్లలో పశువుల దాణా: సంస్థపై FSSAI కొరడా!

దేశవ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందిన 'ప్రియగోల్డ్' బిస్కెట్ల తయారీలో పశువుల దాణా వినియోగిస్తున్నట్లు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సంచలన ప్రకటన చేసింది. ఈ తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినందుకు గాను, ప్రియగోల్డ్ తయారీ సంస్థ అయిన 'సూర్య ఫుడ్ అండ్ ఆగ్రో లిమిటెడ్'పై ప్రాసిక్యూషన్ ప్రారంభించేందుకు అనుమతి మంజూరు చేసినట్లు శనివారం వెల్లడించింది. ఒక వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు సూర్య ఫుడ్ అండ్ ఆగ్రో కంపెనీ తయారీ కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో, 'పశువుల దాణాకు మాత్రమే ఉద్దేశించినది' అని స్పష్టంగా రాసి ఉన్న తవుడు బస్తాలను అధికారులు కనుగొన్నారు. మనుషుల వినియోగానికి ఏమాత్రం పనికిరాని ఈ తవుడును, బిస్కెట్లలో ఫైబర్ (పీచుపదార్థం) కోసం ముడిసరుకుగా వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఆరోపణలతో పాటు, సదరు పరిశ్రమలో మరిన్ని లోపాలు ఉన్నట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ తమ ప్రకటనలో పేర్కొంది. పరిశ్రమ ప్రాంగణంలో అపరిశుభ్రత, పురుగుల నివారణ చర్యలు చేపట్టకపోవడం, ముడిసరుకుల నిల్వలో నిర్లక్ష్యం, సిబ్బంది వ్యక్తిగత శుభ్రత పాటించకపోవడం వంటి అనేక ఉల్లంఘనలను గుర్తించినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో, కంపెనీ ఫుడ్ సేఫ్టీ లైసెన్స్‌ను ఇప్పటికే సస్పెండ్ చేశామని, తాజాగా క్రిమినల్ చర్యల్లో భాగంగా ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇచ్చామని వివరించింది. సాధారణంగా ధాన్యాల పైపొర అయిన తవుడును ఆహారంలో ఫైబర్ కోసం వాడుతుంటారు. అయితే, మనుషుల కోసం వాడే 'ఫుడ్‌గ్రేడ్' ముడిపదార్థాలకు, పశువుల దాణాకు నాణ్యత, భద్రతా ప్రమాణాల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. పశువుల దాణాగా నిర్దేశించిన పదార్థాలను మనుషుల ఆహారంలో కలపడం చట్టరీత్యా తీవ్రమైన నేరం. ఈ చర్యలు కేవలం ప్రియగోల్డ్ సంస్థకే పరిమితం కాలేదు. ఫుల్ క్రీమ్ మిల్క్ శాంపిల్‌లో డిటర్జెంట్ అవశేషాలు గుర్తించినందుకు 'దొడ్ల డెయిరీ'పై, ఎండు ద్రాక్షలో పురుగుమందులు అవశేషాలు ఉన్నందుకు యూఈఐఆర్ ఆర్గానిక్ ఫుడ్స్‌పై కూడా ప్రాసిక్యూషన్ చర్యలు ప్రారంభించినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది. అయితే, ఏయే ప్రియగోల్డ్ బిస్కెట్ వేరియంట్లలో ఈ ఉల్లంఘనలు జరిగాయి, ఏ బ్యాచ్‌లకు ఇది వర్తిస్తుంది అనే వివరాలను ఎఫ్ఎస్ఎస్ఏఐ వెల్లడించలేదు. అలాగే, దేశవ్యాప్తంగా ఆ బిస్కెట్లను వెనక్కి తీసుకోవాలని (రీకాల్) కూడా ఇప్పటి వరకు ఆదేశాలు జారీ చేయలేదు. ఎఫ్ఎస్ఎస్ఏఐ తాజా ఆరోపణలపై సూర్య ఫుడ్ అండ్ ఆగ్రో సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

తెలంగాణకు వర్ష సూచన..

## పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక!

తెలంగాణలో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసింది. ఉత్తర తమిళనాడు, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 4.5 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షంతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. రేపు (అక్టోబర్ 18) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వర్షాల నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## పిల్లలకు ఇంటర్నెట్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు

పిల్లలకు ఇంటర్నెట్ అందుబాటును పూర్తిగా నిరాకరించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇంటర్నెట్‌ను వినియోగించుకునే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, ఆర్టికల్ 19(1)(a) కింద ప్రాథమిక హక్కులతో ముడిపడి ఉందని పేర్కొంది. పిల్లల భద్రత పేరుతో వారిని పూర్తిగా ఇంటర్నెట్‌కు దూరం చేయడం సరికాదని తెలిపింది. పిల్లల రక్షణకు, వారి స్వేచ్ఛకు మధ్య వైరుధ్యం లేదని, రెండింటినీ కాపాడాల్సిన బాధ్యత ఉందని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. సోషల్ మీడియా వేదికలు, ఇతర ఆన్‌లైన్ సేవల్లో పిల్లలపై లైంగిక దోపిడీ, వేధింపులకు సంబంధించిన కంటెంట్‌ను గుర్తించి తొలగించే వ్యవస్థలను బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేసే క్రమంలో ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇంటర్నెట్‌లో భావప్రకటనా స్వేచ్ఛతో పాటు సమాచారాన్ని తెలుసుకునే, పొందే, ఇతరులతో పంచుకునే హక్కు కూడా ఇమిడి ఉందని వివరించింది. ఇంటర్నెట్ అనేది ఆలోచనలు, సృజనాత్మకత, సమాచార మార్పిడికి వేదిక అని పేర్కొంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని పిల్లలకు విద్య, సమాచారాన్ని పొందేందుకు ఇంటర్నెట్ ఒక్కటే ప్రధాన మార్గంగా ఉంటోందని తెలిపింది. ప్రత్యేక అవసరాలున్న పిల్లలు ఇతరులతో పరిచయాలు పెంచుకోవడానికి, తమలాంటి పరిస్థితుల్లో ఉన్నవారితో అనుసంధానం కావడానికి కూడా ఆన్‌లైన్ వేదికలు ఉపయోగపడతాయని వివరించింది. ప్రస్తుతం ఇంటర్నెట్ పిల్లలకు పూర్తిగా సురక్షితమైన వేదిక కాదని అంగీకరించిన కోర్టు.. ఆ కారణంతో వారిని పూర్తిగా దూరం పెట్టడం పరిష్కారం కాదని స్పష్టం చేసింది. పిల్లలు ఇంటర్నెట్ వాడకూడదని నిబంధనలు విధించినంత మాత్రాన వారు దాని వినియోగాన్ని ఆపరని, నియంత్రణ లేని వెబ్‌సైట్లు, వేదికలకు వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఆన్‌లైన్‌లో ప్రలోభాలకు గురైన, బెదిరింపులు ఎదుర్కొంటున్న లేదా వేధింపులకు గురైన పిల్లలు ఇంటర్నెట్ వాడినందుకు తల్లిదండ్రులు మందలిస్తారనే భయంతో జరిగిన విషయాన్ని చెప్పకుండా ఉండొచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లల ఇంటర్నెట్ వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించడం తగిన చర్య కాదని పేర్కొంది. పిల్లల వయసుకు తగిన భద్రతా చర్యలను కోర్టు వ్యతిరేకించలేదు. తల్లిదండ్రుల అనుమతి, మార్గదర్శకత్వం, పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. పిల్లల ఖాతాలకు ప్రత్యేకంగా 'చైల్డ్ మోడ్' తీసుకురావడం, ఖాతాలను ముందుగానే ప్రైవేట్‌గా ఉంచడం, తెలియని పెద్దల నుంచి వచ్చే సందేశాలు, పరిచయాలను పరిమితం చేయడం, పిల్లలకు చూపించే ప్రకటనలు, కంటెంట్‌పై నియంత్రణ విధించడం వంటి చర్యలను ప్రస్తావించింది. వీటి అమలుపై తగిన విధానాలను రూపొందించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వానికి వదిలేసింది. పిల్లలకు హానికరమైన అడల్ట్ కంటెంట్ వెబ్‌సైట్ల వంటి నిర్దిష్ట సేవలపై ఆంక్షలు విధించేందుకు ఈ వ్యాఖ్యలు అడ్డంకి కాదని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఆన్‌లైన్ వేదికల్లో పిల్లలపై లైంగిక దోపిడీకి సంబంధించిన కంటెంట్‌ను గుర్తించి తొలగించేందుకు సమగ్ర జాతీయ డేటాబేస్ ఏర్పాటు సహా చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

మున్సిపల్ ఎన్నికలు

## కూటమి సీట్ల లెక్క తేలింది!

అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న భారతీయ నిపుణులు, వారి కుటుంబ సభ్యులపై తీవ్ర ప్రభావం చూపే కీలక నిర్ణయాన్ని యూఎస్ ప్రభుత్వం తీసుకుంది. 'ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్' (ఈఏడీ) కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వర్తించే 540 రోజుల ఆటోమేటిక్ పొడిగింపు నిబంధనను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇది ముఖ్యంగా హెచ్1బీ వీసాదారుల జీవిత భాగస్వాములైన హెచ్4 వీసా హోల్డర్లకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) ఈ మేరకు అక్టోబర్ 14, 2026న తుది నిబంధనను జారీ చేసింది. వాస్తవానికి 2025 అక్టోబర్ 30న ప్రవేశపెట్టిన తాత్కాలిక విధానాన్ని ఇప్పుడు శాశ్వతంగా అమలులోకి తెచ్చింది. బైడెన్ పరిపాలన 2022లో ఈఏడీ రెన్యూవల్ ప్రాసెసింగ్‌లో నెలకొన్న తీవ్ర జాప్యాన్ని అధిగమించేందుకు ఈ 540 రోజుల పొడిగింపు సౌలభ్యాన్ని కల్పించింది. దీని ప్రకారం గడువులోగా రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు, తమ పాత ఈఏడీ గడువు ముగిసినా మరో 540 రోజుల పాటు చట్టబద్ధంగా పనిచేసేందుకు వీలుండేది. అయితే, తాజా నిబంధన ప్రకారం 2025 అక్టోబర్ 30వ తేదీ లేదా ఆ తర్వాత ఈఏడీ రెన్యూవల్ కోసం దాఖలు చేసిన దరఖాస్తులకు ఈ 540 రోజుల ఆటోమేటిక్ పొడిగింపు వర్తించదు. హెచ్4 వీసాదారులు, ఆశ్రయం కోరినవారు, శరణార్థులు, అడ్జస్ట్‌మెంట్ ఆఫ్ స్టేటస్ దరఖాస్తుదారులు వంటి పలు కేటగిరీల వారికి ఈ మార్పు వర్తిస్తుంది. దీనివల్ల ప్రస్తుతం ఉన్న ఈఏడీ గడువు ముగిసేలోగా యూఎస్‌సీఐఎస్ నుంచి కొత్త అనుమతి పత్రం రాకపోతే, ఆ వ్యక్తి తక్షణమే ఉద్యోగం మానేయాల్సి ఉంటుంది. కొత్త ఈఏడీ చేతికి వచ్చే వరకు వారు చట్టబద్ధంగా పని చేయడానికి వీలుండదు. ఈ మార్పుతో హెచ్4 ఈఏడీపై ఆధారపడి పనిచేస్తున్న వేలాది భారతీయ కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. ఆర్థిక స్థిరత్వం, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది. అయితే, ఎఫ్1 వీసాపై చదువుతున్న STEM OPT విద్యార్థులకు 180 రోజుల ఆటోమేటిక్ పొడిగింపు యథావిధిగా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. అలాగే 'ఎల్', 'ఈ' వీసాలపై ఉన్న జీవిత భాగస్వాములు ఈఏడీ అవసరం లేకుండానే వారి స్టేటస్ ఆధారంగా పనిచేసేందుకు అర్హులు. ఈ నేపథ్యంలో ఈఏడీ పునరుద్ధరణ కోసం దరఖాస్తుదారులు వీలైనంత ముందుగా, కనీసం 68 నెలల ముందే అప్లై చేసుకోవాలని ఇమ్మిగ్రేషన్ నిపుణులు సూచిస్తున్నారు. దీంతోపాటు నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా పొడిగింపుల విషయంలో గతంలో ఇచ్చిన అనుమతులకు ప్రాధాన్యం ఇచ్చే పద్ధతిని రద్దు చేసే మరో ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉంది.

## లండన్‌లో మోదీకి ఎన్నారైల భారీ మద్దతు

లండన్‌లోని భారత హైకమిషన్ వెలుపల ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా ప్రవాస భారతీయులు భారీ ప్రదర్శన నిర్వహించారు. త్రివర్ణ పతాకాలను చేతబూనిన వారు 'మోదీ, మోదీ', 'భారత్ మాతా కీ జై', 'జై శ్రీరామ్' వంటి నినాదాలతో ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు. విదేశీ గడ్డపై భారత్ ప్రతిష్టకు భంగం కలిగించేలా జరుగుతున్న ప్రచారాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దేశ గౌరవాన్ని కాపాడేందుకే ఇక్కడ సమావేశమయ్యామని వారు స్పష్టం చేశారు. భారత్‌లో ఎన్నికల సంఘం (ఈసీఐ) చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు (SIR) వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, 'కాక్‌రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో ఈ ప్రదర్శన జరిగింది. ఈసీ తీరును నిరసిస్తూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఐఏఎన్ఎస్‌తో మాట్లాడిన ఓ ప్రవాస భారతీయుడు.. "భారత్ ప్రతిష్ఠను దెబ్బతీసే వారికి వ్యతిరేకంగా మేము ఇక్కడ సమావేశమయ్యాం. మీకు ఏమైనా సమస్యలుంటే, భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం. మీరు సుప్రీంకోర్టుతో సహా న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు. ఆధారాలు లేకుండా విదేశాల్లో దేశం పరువు తీయడం సరికాదు. కేవలం మోదీ నాయకత్వం, దేశ పురోగతి నచ్చకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు" అని అన్నారు. మరో ప్రవాస భారతీయుడు మాట్లాడుతూ.. "ప్రధాని మోదీ, భారత ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయ్యారు. వారికి పాలించే హక్కు ఉంది. పేదరికం గురించి మాట్లాడేవారు, మోదీ ప్రభుత్వం 300 మిలియన్ల బ్యాంకు ఖాతాలను తెరిపించిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి" అని తెలిపారు. హక్కుల కోసం పోరాడటం వేరు, దేశాన్ని అపఖ్యాతి పాలు చేయడం వేరని మరో వ్యక్తి అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో ప్రవాస భారతీయుల అంతర్జాతీయ సంస్థ 'రీచ్ ఇండియా' కూడా ఈ నిరసనలపై తీవ్రంగా స్పందించింది. "భారత్‌లో విఫలమై, విదేశీ నిధులతో కొందరు దేశంలో అరాచకం సృష్టించాలని చూస్తున్నారు. తల్లిదండ్రుల డబ్బుతో బ్రిటన్‌కు వచ్చిన విద్యార్థులు దేశ వ్యతిరేక శక్తులతో కలవొద్దు. భారత రాజకీయాల గురించి భారత్‌లోనే చర్చిద్దాం" అని 'ఎక్స్' వేదికగా హెచ్చరించింది.

# సంపాదకీయం

## కూటమి ధర్మం – స్థానిక సమరం

### చంద్రబాబు త్యాగం, పవన్ వ్యూహం, శ్రేణుల అంతర్మథనం!

జగన్ మోహన్ రెడ్డిని రాజకీయంగా దెబ్బ కొట్టడానికి చంద్రబాబు ఎంతటి త్యాగానికైనా వెనుకాడే ప్రసక్తే లేదని, స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి సీట్ల సర్దుబాటు వ్యవహారం చూసిన ఎవరికైనా అర్థమవుతుంది. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌ను జనసేనకు కేటాయించటంలోనే చంద్రబాబు పట్టుదల కనిపిస్తున్నది. చంద్రబాబు అరెస్ట్ పవన్ కళ్యాణ్‌ను ఉప ముఖ్యమంత్రిని చేసింది. జగన్ ఆట కట్టించాలంటే కూటమి సఖ్యత చెడకూడదనే చంద్రబాబు ఆలోచన ఫలితమే విజయవాడ కార్పొరేషన్ జనసేనకు కేటాయింపు. ఎవరి ఆలోచనలు ఎలా ఉన్నా, మరొక్కసారి పవన్ కళ్యాణ్ వందశాతం స్ట్రైక్ రేట్ అని చెప్పే అవకాశం వచ్చింది. బీజేపీ కూడా అదే బాటలో నడిచే అవకాశం ఉన్నది. జగన్‌కు పదకొండు సీట్లు వచ్చిన చోట టీడీపీ పోటీ చేస్తుంది. పవన్ కళ్యాణ్ చర్చల్లో ప్రత్యక్షంగా పాల్గొనకుండానే తాననుకున్న సీట్లు సాధించారు. సీట్లు ఖరారయ్యాకే భేటీలో పాల్గొనడం పవన్ వ్యూహాత్మక వ్యవహారశైలికి చిహ్నం. రాష్ట్రంలో అందరూ ఆసక్తిగా ఎదురుచూసిన విజయవాడ కార్పొరేషన్ జనసేన సొంతమయింది. వంగవీటి రాధా జనసేనలో చేరినప్పుడే విజయవాడ మేయర్ పీఠం జనసేన పరం కానున్నదని టీడీపీ శ్రేణులకు అర్థమయింది. ఈ సర్దుబాటు మాత్రం టీడీపీ శ్రేణులను రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరాశకు గురిచేసింది. సర్దుబాట్లను నిశితంగా పరిశీలిస్తే అంతిమ విజేత పవన్ కళ్యాణ్ అని అర్థమవుతుంది. జనసేనకు నాలుగు కార్పొరేషన్లు ఒప్పుకోవటం పెద్ద విషయం కాదు. నామినేషన్ వేసి ప్రచారం చేయకపోయినా గెలుపు ఖాయం అనుకునే కార్పొరేషన్లు జనసేనకు పోవటం టీడీపీ శ్రేణులను బాధిస్తున్న విషయం. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఆర్థిక రాజధానిగా పరిగణించబడిన విజయవాడ కార్పొరేషన్ సర్దుబాటును శ్రేణులు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నాయి. పవన్ కళ్యాణ్ రాయలసీమ వైపు చూడటానికి కూడా ఇష్టపడలేదు. వైసీపీ బలంగా ఉండే రాయలసీమలో ఈమధ్య వైసీపీ నుండి జనసేనలోకి వలసలను ప్రోత్సహించిన పవన్, ఈ ఎన్నికలలో టీడీపీ బలంగా ఉండే స్థానాలను మాత్రమే ఎంచుకున్నారు. గోదావరి జిల్లాలు మరియు ఉత్తరాంధ్రలోని సీట్లను పంచుకున్నారు. అయితే టీడీపీ శ్రేణుల పట్ల అధిష్టానానికి ఉన్న నమ్మకం ఎప్పుడూ తప్పదు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టీడీపీ కార్యకర్త అడ్డంగా నిలబడతాడు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రం టీడీపీ కార్యకర్తలు ఉదాసీనంగా ఉండిపోతారు. కారణం, టీడీపీ కార్యకర్తలు ఎటువంటి అడ్డంకి సృష్టించినా క్రమశిక్షణ తప్పుతున్నారని అధిష్టానం అసహనాన్ని చూపిస్తుంది. టీడీపీ కార్యకర్తల గొప్పతనం ఒకటుంటుంది. వాళ్లు ఇంట్లో అమ్మ నాన్నల మాటకైనా ఎదురుచెబుతారేమో కానీ, చంద్రబాబు మాటను మాత్రం శిరోధార్యంగా భావిస్తారు. అందుకని సర్దుబాట్ల విషయంలో ఉక్రోషంతో అసమ్మతిని తెలిపినా, ఓట్లు మాత్రం పార్టీ అధిష్టానం నిర్ణయానుసారమే వేస్తారు. ఏలూరు సీటు పంచాయితీ కూడా అలాగే సమసిపోతుంది. కానీ జనసేన కార్యకర్తలు అంత విశ్వాసంగా ఉంటారో, లేదో చెప్పటం కష్టం. అదే సమయంలో జనసేన పార్టీకి ఉన్న ఖచ్చితమైన ఓటు బ్యాంకు ఇంకా తేలవలసిన అవసరం ఉన్నది. మొదటినుండి పవన్ కళ్యాణ్ గెలుపు ఓటములలో భాగస్వాములైన వారి గురించి అనుమానం కలగకపోవచ్చు. కానీ ఎక్కువ భాగం కొత్తగా వచ్చినవారే కాబట్టి లోకల్ తెలుగుదేశం నాయకులు కొంత అనుమానిస్తున్నారు. ఈ వలసలు శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు ఒకరకం. ముఖ్యంగా రాయలసీమలో ఒక ప్రత్యేక పరిస్థితి ఉంటుంది. ఈమధ్య రాయలసీమలో వైసీపీ నుండి జనసేనలోకి చేరినవారి గురించి టీడీపీ నుండి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దశాబ్దాల తరబడి టీడీపీకి, నాటి కాంగ్రెస్ నేటి వైసీపీకి మధ్య కక్షలు, కార్పణ్యాలు ఉన్నాయి. వైఎస్ కుటుంబం, ముఖ్యంగా జగన్ బలపడిన తరువాత టీడీపీ నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారు. హత్యా రాజకీయాలకు బలైపోయారు. చివరి నిమిషంలో ప్రాణాలు దక్కించుకున్నవారూ ఉన్నారు. అటువంటి ముఠా రాజకీయాల మధ్య నలిగిన టీడీపీ వాళ్లకి, జగన్ హయాంలో తమను కాల్చుకుతిన్న వైసీపీ వారే జనసేనలో చేరి, తాము కూడా అధికారంలో భాగస్వాములే అనే ముసుగులో నాడు జగన్ హయాంలో చేసినట్లే ఇప్పుడు కూడా చేసే అవకాశం ఉంటుందనేది వారి ఆలోచన. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఈ ఇబ్బంది ఎక్కువగా కనిపించే అవకాశం ఉంటుందని ఆరోజే చెప్పారు. మొన్నటివరకు కత్తులు దూసుకున్న వారు ఇప్పుడు ఒకరికొకరు మద్దతు తెలుపుకోవటం కష్టం. రాజకీయం మాత్రమే నడిచిన దగ్గర ఇటువంటి సమస్యలు అంతగా ఉత్పన్నం కావు. టీడీపీ కార్యకర్తలకు సమస్య అవుతుందని జనసేన తన పార్టీలో ఎవరినీ చేర్చుకోకుండా ఉండటం కష్టమే. కానీ పవన్ కళ్యాణ్ ఎంతవరకు వారిని కూటమి ధర్మానికి కట్టుబడి ఉండేలా చేయగలుగుతారు అనేది సందేహం. పవన్ కళ్యాణ్ రాజకీయ ఆరంగేట్రం చేసేనాటికే వాళ్లు కత్తులతో విన్యాసాలు చేసినవాళ్లు. జగన్ హయాంలో అరాచకాలు చేయటానికి అలవాటు పడి ఉన్నవారు. పవన్ కళ్యాణ్ అభిమానులుగా ఉండి ఆయన పార్టీ కార్యకర్తలుగా మారినవారు ఎంతవరకు వారిని కట్టడి చేయగలుగుతారు అనే ప్రశ్న సహజంగా ఉద్భవిస్తుంది. దానికి ఉదాహరణగా బాలినేని శ్రీనివాసరెడ్డిని చెప్పకోవచ్చు. ఆయన ఇప్పటివరకు టీడీపీ శాసనసభ్యులతో సఖ్యతగా ఉండకపోవటం పెద్దగా ఆశ్చర్యం కలిగించే అంశమేమీ కాదు. ఆయన చేరేటప్పటికే జనసేనలో గుర్తింపు ఉన్న నాయకులను కూడా కలుపుకుని పోవటం లేదు. ఆయన సొంత ఎజెండా తప్ప, ఇప్పటివరకు ఆయన జనసేన కార్యకర్తగా కాకపోయినా నాయకుడిగా ఎక్కడా కనిపించటం లేదు. అటువంటి బాలినేని జనసేన కోసం పార్టీలో చేరాడా లేక కేసుల భయంతో చేరాడా అని ఎవరికైనా సందేహం కలుగుతుంది. వైసీపీ ప్రభుత్వానికి, అదానీకి మధ్య ఒప్పందం విషయంలో ఆయన పాత్ర ఇప్పటికీ అనుమానాస్పదమే. పవన్ కళ్యాణ్, మనోహర్ ఇటువంటి విషయాల పట్ల శ్రద్ధ తీసుకుంటారో లేదో టీడీపీ అధినాయకత్వం గమనించుకోవాలి. కూటమి పార్టీల సఖ్యతలో ఒక ప్రత్యేకత ఉన్నది. 2024 ఎన్నికలలో ఓట్ల మార్పిడి వందశాతం జరిగింది కాబట్టి మెజారిటీ ప్రజలు ఆశించిన ఫలితాలు రాబట్టగలిగారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కొన్ని సమీకరణాలు మారే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ వ్యతిరేకత ఉంటుంది. వాటిని అధిగమించాలంటే ఓట్ల బదిలీ వంద శాతం జరగాలి. అప్పుడే 2024 లో వచ్చిన ఎన్నికల ఫలితాలు రిపీట్ అవుతాయి.!

- ఇంద్రాణి

## చరిత్రలో ఈ రోజు

అక్టోబర్ 18

October 18

* 1871 : ఇంగ్లీషు గణితశాస్త్రవేత్త, తత్త్వవేత్త, మెకానికల్ ఇంజనీరు ఛార్లెస్ బాబేజ్ మరణం (జ.1791).
* 1931 : విద్యుత్ బల్బు, ఫోనోగ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించిన ఒక గొప్ప అమెరికన్ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ మరణం (జ.1847).
* 1956 : ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి మార్టినా నవ్రతిలోవా జననం.
* 1965 : ప్రముఖ ఇస్లామీయ పండితుడు. ఇస్లామిక్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపకుడు డాక్టర్ జాకిర్ నాయక్ జననం.
* 1968 : ప్రముఖ భారత క్రికెటర్ నరేంద్ర హిర్వాణి జననం.
* 1976 : తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ మరణం (జ.1895).
* 2013 : ప్రముఖ రచయిత, రేడియో ప్రయోక్త, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ రావూరి భరద్వాజ మరణం (జ.1927).



మార్టినా నవ్రతిలోవా

## 12 మంది అభ్యర్థులతో
# తెదేపా మూడో జాబితా విడుదల

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 12 మంది అభ్యర్థులతో తెదేపా మూడో జాబితానువిడుదల చేసింది. 2 మేయర్, 10 మున్సిపల్ ఛైర్ పర్సన్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. గుంటూరు మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి లక్ష్మి అపర్ణ, ఒంగోలు మేయర్ అభ్యర్థిగా నల్లమిల్లి శ్రీ శిల్ప పేర్లను అధిష్ఠానం ఎంపిక చేసింది. వీటితోపాటు చీమకుర్తి, కనిగిరి, మండపేట, నూజివీడు, పలమనేరు, పార్వతీపురం, పిడుగురాళ్ల, పుంగనూరు సత్తెనపల్లి, వినుకొండ మున్సిపాలిటీలకు కూడా ఛైర్‌పర్సన్ల పేర్లను ప్రకటించింది. ఇప్పటి వరకు మొత్తం మూడు జాబితాల్లో కలిపి 10 మంది



మేయర్ అభ్యర్థులు, 60 మంది ఛైర్‌పర్సన్ అభ్యర్థులను తెదేపా ప్రకటించింది.

## ప్రకాశం జిల్లా దర్శిలో
# వైకాపా, తెదేపా వర్గాల మధ్య తోపులాట

దర్శి: ప్రకాశం జిల్లా దర్శిలో వైకాపా, తెదేపా నేతల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. దర్శి మున్సిపాలిటీలో నామినేషన్ వేసే క్రమంలో వివాదం తలెత్తింది. నామినేషన్ వేసే సమయంలో ఎదురుపడటంతో పరస్పరం నామినేషన్ పత్రాలను లాక్కొని చించేశారు. దీంతో ఒక్కసారిగా పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. పోలీసులు తక్షణం స్పందించి వైకాపా, తెదేపా వర్గాలను చెదరగొట్టారు. విషయం తెలుసుకున్న దర్శి వైకాపా ఎమ్మెల్యే బూచేపల్లి



శివప్రసాద్‌రెడ్డి ఘటనాస్థలికి చేరుకున్నారు. అభ్యర్థి తరపున పోలింగ్ కేంద్రానికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు కలగజేసుకొని అభ్యర్థులను మాత్రమే లోపలికి పంపిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బూచేపల్లి రాకతో గొడవ మరింత పెరిగింది. పోలీసుల సమక్షంలో ఛైర్మన్, వార్డు కౌన్సిలర్ నామినేషన్ ప్రక్రియ పూర్తయింది.



# వైకాపా నుంచి తెదేపాలోకి భారీగా చేరికలు

నక్కపల్లి: అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉద్దండపురంలో వైకాపా నుంచి తెదేపాలోకి శనివారం హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో భారీగా చేరికలు జరిగాయి. మాజీ ఎంపీపీ బొల్లం సూర్యచలపతిరావుతో పాటు మరో 50 కుటుంబాలు తెదేపా తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పట్ల సంతృప్తి చెంది పార్టీలో చేరుతున్నారని అన్నారు. రానున్న రోజులలో నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. పార్టీలో వచ్చిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.

# మున్సిపల్ పోరు: టీడీపీ రెండో జాబితా విడుదల.. మచిలీపట్నం మేయర్ అభ్యర్థి ఖరారు

- **ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల కోసం టీడీపీ నుంచి మరో జాబితా**
- **మొత్తం 22 మంది అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించిన పార్టీ**
- **మచిలీపట్నం మేయర్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ అబిదా పేరు ఖరారు**
- **జాబితాలో 21 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్ అభ్యర్థులు**
- **తొలి జాబితాలో ఇప్పటికే 36 మందిని ప్రకటించిన టీడీపీ**



ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ తన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా 22 మందితో కూడిన రెండో జాబితాను శనివారం అధికారికంగా విడుదల చేసింది. మచిలీపట్నం కార్పొరేషన్ మేయర్ అభ్యర్థితో పాటు 21 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చైర్‌పర్సన్ అభ్యర్థుల పేర్లను ఈ జాబితాలో ఖరారు చేసింది. పార్టీ జాతీయ కార్యాలయం నుంచి ఈ ప్రకటన వెలువడింది. ఇటీవలే 36 మందితో తొలి జాబితాను ప్రకటించిన టీడీపీ, తాజాగా రెండో జాబితాను విడుదల చేయడంతో ఎన్నికల బరిలో దూకుడు పెంచినట్లయింది. ఈ జాబితాలో కీలకమైన మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ అబిదాను ఎంపిక చేసింది. క్షేత్రస్థాయిలో పార్టీ అభిప్రాయాలు, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులను ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అభ్యర్థులను ముందుగానే ప్రకటించడం ద్వారా వారికి ప్రచారానికి తగినంత సమయం ఇవ్వడంతో పాటు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు టీడీపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ రెండు జాబితాలతో కలిపి టీడీపీ ఇప్పటివరకు మొత్తం 58 స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించినట్లయింది.

*** ఖరారైన అభ్యర్థుల పూర్తి జాబితా:**

మున్సిపల్ కార్పొరేషన్ (1):
మచిలీపట్నం: షేక్ అబ్దుల్ అబిదా

*** మున్సిపాలిటీలు మరియు నగర పంచాయతీలు (21):**

ఆకివీడు: నిలోఫర్ షేక్
బేతంచెర్ల: ఐ. లోకేశ్ గౌడ్
చీరాల: యెరిచర్ల హనీ స్పందన
బుచ్చిరెడ్డిపాలెం: దొడ్ల విజయలక్ష్మి
డోన్: కోట్ల సుజాతమ్మ
గుత్తి: గోవిందరాజులు తమిళ్ సెల్వి
గుంతకల్లు: యశోద
జంగారెడ్డిగూడెం: రొంగల అనుష
కదిరి: షేక్ సమీరా
కళ్యాణదుర్గం: బుట్న లక్ష్మి
కొండపల్లి: కన్నెకంటి అమూల్య
కొవ్వూరు: జొన్నలగడ్డ రాధారాణి
నాయుడుపేట: షకీరా
నందిగామ: శాకమూరి వంశీధర్
నందికొట్కూరు: ఈ.ఎం. సబురున్నిసా
నర్సీపట్నం: చింతకాయల పద్మావతి
ప్రొద్దుటూరు: నంద్యాల రాఘవరెడ్డి
వెంకటగిరి: దొంతు శారద
ఉయ్యూరు: చేదుర్తిపాటి ప్రవీణ్ కుమార్
ఏలేశ్వరం: యార్లగడ్డ అక్షిత
ఎమ్మిగనూరు: మాచాని సునీత

ఈ జాబితాలో మహిళలకు, యువతకు ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన మున్సిపాలిటీలకు అభ్యర్థులను ప్రకటించడం ద్వారా అన్ని ప్రాంతాల్లో ఎన్నికలకు సిద్ధమవుతున్నామనే సంకేతాలను పార్టీ పంపింది. మిగిలిన స్థానాలకు కూడా త్వరలోనే అభ్యర్థులను ఖరారు చేసి, పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రచారంలోకి దిగాలని టీడీపీ అధిష్ఠానం భావిస్తోంది.

## పులివెందులలో కాల్పులు..
# నామినేషన్ల వేళ తీవ్ర ఉద్రిక్తత

- **పులివెందులలో స్థానిక ఎన్నికల నామినేషన్ల వద్ద ఉద్రిక్తత**
- **వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య తోపులాట**
- **జనాన్ని చెదరగొట్టేందుకు గాల్లోకి పోలీసుల కాల్పులు**
- **ఆరు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం**
- **ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడి**




కడప జిల్లా పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో పులివెందులలో ఒక్కసారిగా కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే.. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల కోసం పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. అయితే, అప్పటికే అక్కడ ఉన్న టీడీపీ నేతలను ముందుగా లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెప్పడంతో వివాదం మొదలైంది. పోలీసుల నిర్ణయంతో ఆగ్రహించిన వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా ముందుకు దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో గుంపును చెదరగొట్టి, శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య నెలకొన్న తీవ్రమైన రాజకీయ పోటీయే ఈ ఉద్రిక్తతలకు కారణమని తెలుస్తోంది. ఘటన అనంతరం పులివెందులలో భారీగా పోలీసులను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టారు.

# ఏపీని 'సౌత్ బీహార్'గా మారుస్తున్నారు
## టీడీపీ, వైసీపీలపై షర్మిల ఫైర్

- **టీడీపీ, వైసీపీలది ప్రతీకార రాజకీయమన్న షర్మిల**
- **స్థానిక ఎన్నికల్లో హింసపై తీవ్ర స్థాయిలో విమర్శలు**
- **ఎన్నికల సంఘం, పోలీసుల తీరుపై ప్రశ్నలు**
- **స్వేచ్ఛాయుత ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్**



టీడీపీ, వైసీపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు దాష్టీక రాజకీయాలు చేస్తూ, ప్రతీకారాలతో రతనాల సీమను రక్తసీమగా మారుస్తున్నాయని ఆరోపించారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను మరో 'సౌత్ బీహార్'గా మార్చే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలపై సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాయచోటి, పుంగనూరులో జరిగిన ఘర్షణలు రాష్ట్ర ఎన్నికల చరిత్రలో ఆందోళనకరమైన పరిణామాలని షర్మిల అన్నారు. ప్రశాంతంగా జరగాల్సిన ఎన్నికలను ఘర్షణలు, దాడులతో రణరంగంగా మారుస్తున్నారని విమర్శించారు. "కూటమిది నిజంగా పవిత్ర పాలనే అయితే దాడులు ఎందుకు? బలవంతపు ఏకగ్రీవాలు ఎందుకు? నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడమెందుకు?" అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నాడు వైసీపీ హయాంలో హింసాకాండ జరిగితే, నేడు టీడీపీ హయాంలో అంతకుమించిన ఘోరాలు జరుగుతున్నాయని ఆమె పోల్చారు. నామినేషన్ కేంద్రాల వద్ద గూండాలు స్వైరవిహారం చేస్తుంటే ఎన్నికల సంఘం ఏం చేస్తోందని, శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు ఎందుకు విఫలమవుతున్నారని షర్మిల నిలదీశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ సాగిస్తున్న ఈ దౌర్జన్య వైఖరిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు రాజకీయాలకు, రక్తపాతానికి తావులేదని, అభివృద్ధి కోసం పోటీ పడాలి కానీ భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆమె పలు డిమాండ్లు చేశారు. స్థానిక ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నామినేషన్ వేసేలా చూడాలని, బలవంతపు ఏకగ్రీవాలను అడ్డుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పండుగ కావాలి కానీ, పగలు ప్రతీకారాలకు వేదిక కాకూడదని ఆమె పేర్కొన్నారు.

# గెలిచే దమ్ములేకే జగన్ పాన్ ఇండియా రౌడీయిజం: ఎమ్మెల్యే జూలకంటి

- **ఓటమి భయంతోనే జగన్ పాన్ ఇండియా రౌడీయిజం చేస్తున్నారని విమర్శ**
- **కర్ణాటక, తమిళనాడు, పంజాబ్ నుంచి రౌడీలను దింపుతున్నారని వ్యాఖ్య**
- **తామే దాడులు చేసి టీడీపీపై నెట్టేందుకు జగన్ కుట్ర చేస్తున్నారని విమర్శ**
- **వివేకా హత్య తరహాలోనే ఇప్పుడు కూడా నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం**
- **పంజాబ్ రౌడీలను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారన్న ఎమ్మెల్యే**



స్థానిక ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసే, వైసీపీ అధినేత జగన్ 'పాన్ ఇండియా రౌడీయిజం' చేస్తున్నారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇతర రాష్ట్రాల నుంచి గూండాలను రప్పించి విధ్వంసం సృష్టించడం, ఆ నెపాన్ని ప్రత్యర్థులపైకి నెట్టడం వైసీపీకి పరిపాటిగా మారిందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. "దారుణాలకు పాల్పడటం, వాటిని ఇతరులపైకి తోసేయడం గొడ్డలి పార్టీకి పుట్టుకతో వచ్చిన విద్య. గతంలో వివేకానందరెడ్డిని హత్య చేసి, ఆ నెపాన్ని చంద్రబాబుపై నెట్టి 'నారాసుర రక్తచరిత్ర' అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించిన వ్యూహాన్నే జగన్ రెడ్డి నేటికీ కొనసాగిస్తున్నారు" అని బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. పుంగనూరు ఎంపీ మిథున్ రెడ్డి.. కర్ణాటక, తమిళనాడు నుంచి రాడ్లు, కర్రలతో గూండాలను రప్పిస్తుండగా, రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పంజాబ్ నుంచి ఏకంగా తుపాకులతో రౌడీలను దింపుతున్నారని, ఇది పాన్ ఇండియా రౌడీయిజం కాక మరేమిటని ఆయన ప్రశ్నించారు. "వారి కార్లను వారే ధ్వంసం చేసుకుని, మా కార్యకర్తలపై దాడులకు తెగబడుతూ, తిరిగి మేమే అరాచకాలకు పాల్పడుతున్నట్లు బుకాయించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని జగన్ రెడ్డి బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని కుట్రలు పన్నుతున్నారు. రక్తంతో తడిచిన చేతులు ఎవరివో ప్రజలందరికీ తెలుసు" అని బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. పంజాబ్ నుంచి వచ్చిన రౌడీలను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారని, కూటమి కార్యకర్తలు చేతులు ముడుచుకుని కూర్చోబోరని, చట్టపరంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. నాటి రాజారెడ్డి నుంచి నేటి జగన్ రెడ్డి వరకు విధ్వంసాలు సృష్టించడమే వారి నైజమని, ఎన్నికల్లో బలం లేనప్పుడు భయపెట్టి గెలవాలనే వైఎస్ కుటుంబ విధానాన్ని ఇప్పుడు కూడా అమలు చేయాలని చూస్తే ప్రజలు తిరగబడతారని ఆయన హెచ్చరించారు.

# కావ్య–అనిరుధ్ వివాహ రిసెప్షన్.. చంద్రబాబు, లోకేశ్ లను ఆహ్వానించిన మారన్ దంపతులు

- **ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సన్ గ్రూప్ ఛైర్మన్ కళానిధి మారన్ భేటీ**
- **కుమార్తె కావ్య-అనిరుధ్ వివాహ రిసెప్షన్‌కు రావాల్సిందిగా ఆహ్వానం**
- **మంత్రి నారా లోకేశ్ ను కూడా కలిసి ఆహ్వాన పత్రిక అందజేత**
- **నవంబరు 21న చెన్నైలో రిసెప్షన్**
- **వివాహం నవంబరు 11న గ్రీస్ లో జరుగుతుందంటూ ప్రచారం**





ప్రముఖ పారిశ్రామికవేత్త, సన్ టీవీ గ్రూప్ ఛైర్మన్ కళానిధి మారన్ తన అర్ధాంగి కావేరి కళానిధితో కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తమ కుమార్తె కావ్య మారన్, ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ల వివాహ రిసెప్షన్‌కు హాజరు కావాల్సిందిగా వారు ముఖ్యమంత్రిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చెన్నైలో నవంబరు 21న జరగనున్న వివాహ రిసెప్షన్ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను కళానిధి మారన్ దంపతులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వయంగా అందజేశారు. ఈ భేటీ ఆద్యంతం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. అనంతరం, కళానిధి మారన్ దంపతులు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ను కూడా కలిశారు. ఆయనకు కూడా తమ కుమార్తె వివాహ రిసెప్షన్ ఆహ్వాన పత్రికను అందించి, వేడుకకు రావాల్సిందిగా కోరారు. రాజకీయ, వ్యాపార రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తుల మధ్య ఈ ఆత్మీయ కలయిక ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, అనిరుధ్ కావ్యాల వివాహం నవంబరు 11న గ్రీస్ లో జరుగుతుందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# జగన్ ఒక 'అరుదైన పీస్'.. కేసులు తేలేవరకు రాజకీయాలకు దూరం ఉండాలి

- **ఏ నాయకుడిపై లేనన్ని కేసులు జగన్ పై ఉన్నాయన్న సోమిరెడ్డి**
- **తిరుమల ప్రసాదం కోసం కల్తీ నెయ్యి వాడారని మండిపాటు**
- **అద్వానీని జగన్ ఆదర్శంగా తీసుకోవాలని హితవు**




వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజకీయాల్లోనే జగన్ ఒక అరుదైన పీస్ అని వ్యాఖ్యానించారు. ఆయనపై నమోదైన కేసులు తేలేంత వరకు రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఏ ఇతర రాజకీయ నాయకుడిపై లేనన్ని సీబీఐ, ఈడీ కేసులు జగన్‌పై ఉన్నాయని సోమిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల ప్రసాదం కోసం కల్తీ నెయ్యి వాడారని... అది పెద్ద పాపమని, దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈడీ దర్యాప్తులో వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఈ కేసుల్లో సీబీఐ కోర్టు రోజువారీ విచారణ ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. తండ్రి అధికారాన్ని దుర్వినియోగం చేసి రూ. 43,000 కోట్లు అక్రమంగా సంపాదించారనే ఆరోపణలు, కల్తీ నెయ్యి కేసులో రూ. 130 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్, వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో రూ. 40 కోట్ల కోణంపై ఈడీ దర్యాప్తు వంటి అంశాలను సోమిరెడ్డి గుర్తుచేశారు. అంతేకాకుండా, రూ. 3,500 కోట్ల నకిలీ మద్యం కుంభకోణం వల్ల 30,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆరోపించారు. బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ, తనపై ఆరోపణలు వచ్చినప్పుడు కేసు తేలే వరకు పార్లమెంటు పదవికి రాజీనామా చేశారని సోమిరెడ్డి ఉదహరించారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే, అదే విధంగా విచారణ ముగిసేంత వరకు రాజకీయాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. కేసుల్లో వందలాది మంది సాక్షులు ఉన్నందున జగన్ రోజూ కోర్టుకు హాజరు కావాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

# జనసేన అభ్యర్థుల తొలి జాబితా వచ్చేసింది.. విజయవాడ మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధా



ఏపీలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం జనసేన పార్టీ తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. అధికార కూటమిలో పొత్తుల సర్దుబాటులో భాగంగా తమకు కేటాయించిన స్థానాల్లో పోటీ చేసే మేయర్, మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థుల పేర్లను శనివారం అధికారికంగా ప్రకటించింది. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఈ జాబితాను విడుదల చేశారు. రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ పేరును జనసేన ఖరారు చేసింది. అదేవిధంగా ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా రెడ్డి అప్పలనాయుడును బరిలోకి దించుతున్నట్లు వెల్లడించింది. వీరితో పాటు 12 మున్సిపాలిటీలకు ఛైర్మన్ అభ్యర్థుల పేర్లను కూడా పార్టీ ప్రకటించింది. టీడీపీ, బీజేపీతో ఉన్న కూటమిలో సీట్ల పంపకాల ఒప్పందం ప్రకారం, జనసేన పార్టీ మొత్తం నాలుగు మున్సిపల్ కార్పొరేషన్లు (శ్రీకాకుళం, కాకినాడ, ఏలూరు, విజయవాడ) మరియు 21 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలలో పోటీ చేయనుంది. ప్రస్తుతం ప్రకటించినవి తొలి విడత అభ్యర్థులు మాత్రమేనని, త్వరలోనే మిగిలిన స్థానాలకు కూడా పేర్లను వెల్లడిస్తామని పార్టీ వర్గాలు తెలిపాయి.

# విజయవాడలో ఘనంగా 'ఫోరం ఫర్ ఆర్టీఐ' 5వ జాతీయ సదస్సు

- **హాజరైన రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ కుమార్, వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రత్తిపాటి చంద్రమోహన్**
- **నూతన కమిటీల నియామకం, సేవా పురస్కారాల ప్రదానం**

విజయవాడ/తిరుపతి: సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ డే) దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో ఫోరం ఫర్ ఆర్టీఐ (FRTI) 5వ జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర, జిల్లా, పట్టణ, నియోజకవర్గ, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు ఈ సదస్సులో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆర్టీఐ జాతీయ అధ్యక్షుడు ఎం. ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు యేసుదాస్, విక్టర్ పాల్, భుజంగరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సదస్సులో సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్ బాషా, సీనియర్ సలహాదారు



బత్తుల మురళితో పాటు వివిధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీఐ చట్టం అమలు దశలు, లోకాయుక్త, మానవ హక్కుల చట్టాలపై నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు సక్రమంగా చేరేలా చూడటంతో పాటు సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా ఆర్టీఐ చట్ట ఆవశ్యకతను విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రతినిధులకు పిలుపునిచ్చారు. పారదర్శక పాలనకు ఆర్టీఐ కీలకం: కమిషనర్ చావలి సునీల్ కుమార్ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ఏపీ రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ కుమార్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంపై సంస్థ దృష్టి సారించాలని కోరారు.

పురస్కారాలు - నూతన కమిటీల నియామక పత్రాల అందజేత: భోజనానంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రత్తిపాటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో, కమిషనర్ సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రతినిధులకు రిజిస్టర్డ్ సంస్థ గుర్తింపు పత్రాలు, నూతన ఐడీ కార్డులు అందజేశారు.

- కృష్ణా జిల్లాకు చెందిన రామకృష్ణకు ఎఫ్ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతన సర్టిఫికెట్, రెన్యూవల్ ఐడీ కార్డును అందించారు.
- తిరుపతి జిల్లా నుంచి ఆర్టీఐ చట్టంపై విస్తృత అవగాహన కల్పిస్తూ విశేష సేవలందిస్తున్న జాతీయ జాయింట్ సెక్రటరీ కె. అజయ్ ప్రసన్న కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కరాటే డి.సి.ఎస్. రాయల్‌లకు మెమెంటో, ప్రశంసాపత్రాలు అందజేశారు. (అజయ్ ప్రసన్న కుమార్ అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోవడంతో ఆయన పత్రాన్ని జిల్లా ప్రతినిధులు స్వీకరించారు).
- రాష్ట్ర కమిటీ సభ్యుడు టి. గుణశేఖర్, విద్యుత్ ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. సుధాకర్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు జి. వేణుగోపాల్, జిల్లా ఎంప్లాయ్ వింగ్ నాయకుడు టి. శ్రీనివాసులులకు నియామక పత్రాలు, మెమెంటోలను బహూకరించారు.

ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరుపతి జిల్లాకు చెందిన పలువురికి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కీలక బాధ్యతలు అప్పగించడంతో వారు సంస్థ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### స్థానిక ఎన్నికల హింసపై ఈసీ సీరియస్..

## నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షనేనని అధికారులకు పునేఠా వార్నింగ్!

- **నిన్నటి నామినేషన్ల ఘర్షణలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సీరియస్**
- **రాయచోటి, పుంగనూరు ఘటనలపై నివేదిక కోరిన ఎస్ఈసీ**
- **అల్లర్లు జరగకుండా చూడాలని అధికారులకు కఠిన ఆదేశాలు**
- **విధుల్లో నిర్లక్ష్యం చూపిస్తే సస్పెన్షన్, బదిలీ తప్పదని హెచ్చరిక**

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో చోటుచేసుకుంటున్న ఘర్షణలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా తీవ్రంగా స్పందించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను సస్పెండ్ చేయడమే కాకుండా, వెంటనే బదిలీ చేస్తామని



ఆయన గట్టిగా హెచ్చరించారు. నేడు విజయవాడలో పోలీసు, ఎన్నికల ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా రాయచోటి, పుంగనూరులో జరిగిన అల్లర్లపై నివేదిక అందిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పునేఠా స్పష్టం చేశారు. ఈ అంశాలపై పలు రాజకీయ పార్టీల నేతలు తమను కలిసి ఫిర్యాదు చేశారని, వెంటనే సంబంధిత జిల్లా ఎస్పీలతో మాట్లాడామని తెలిపారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉందని, అల్లర్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా ఘర్షణలు జరిగితే అదనపు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి తేవాలని సూచించారు. అర్హత ఉన్న అభ్యర్థులందరికీ భద్రత కల్పించాలని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ముగ్గురికి మాత్రమే అనుమతి ఇవ్వాలని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారమే తాము ఈ మార్గదర్శకాలు జారీ చేశామని, వాటిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పునేఠా మరోసారి హెచ్చరించారు.

### జనసేన అభ్యర్థుల తొలి జాబితా వచ్చేసింది..

## విజయవాడ మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధా

- **స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన తొలి జాబితా విడుదల**
- **విజయవాడ మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ పేరు ఖరారు**
- **ఏలూరు మేయర్ బరిలో రెడ్డి అప్పలనాయుడు**
- **12 మున్సిపాలిటీలకు ఛైర్మన్ అభ్యర్థులను ప్రకటించిన పార్టీ**
- **పొత్తులో భాగంగా 4 కార్పొరేషన్లు, 21 మున్సిపాలిటీలలో జనసేన పోటీ**

ఏపీలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం జనసేన పార్టీ తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. అధికార కూటమిలో పొత్తుల సర్దుబాటులో భాగంగా తమకు కేటాయించిన స్థానాల్లో పోటీ చేసే మేయర్, మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థుల పేర్లను శనివారం అధికారికంగా ప్రకటించింది. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఈ జాబితాను విడుదల చేశారు. రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ పేరును జనసేన ఖరారు చేసింది. అదేవిధంగా ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా రెడ్డి అప్పలనాయుడును బరిలోకి దించుతున్నట్లు వెల్లడించింది.

వీరితో పాటు 12 మున్సిపాలిటీలకు ఛైర్మన్ అభ్యర్థుల పేర్లను కూడా పార్టీ ప్రకటించింది.

- అమలాపురం: నల్ల శ్రీధర్
- చిలకలూరిపేట: తోట రాజేశ్వరి
- గొల్లప్రోలు: కదారి తమ్మయ్య నాయుడు
- నరసాపురం: కొత్తపల్లి శైలజ
- నిడదవోలు: కల్లం జ్యోతి
- పెడన: మట్టా శివపావని
- పిఠాపురం: బీరా విజయ్ శేఖర్
- పుత్తూరు: డి. ఏలుమలై
- సాలూరు: గొర్లె విజయకుమారి
- సామర్లకోట: పిట్టా జానకీ రామారావు



- తెనాలి: టి. వెంకటరమణారావు
- తిరువూరు: పి. మాధవి

టీడీపీ, బీజేపీతో ఉన్న కూటమిలో సీట్ల పంపకాల ఒప్పందం ప్రకారం, జనసేన పార్టీ మొత్తం నాలుగు మున్సిపల్ కార్పొరేషన్లు (శ్రీకాకుళం, కాకినాడ, ఏలూరు, విజయవాడ) మరియు 21 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలలో పోటీ చేయనుంది. ప్రస్తుతం ప్రకటించినవి తొలి విడత అభ్యర్థులు మాత్రమేనని, త్వరలోనే మిగిలిన స్థానాలకు కూడా పేర్లను వెల్లడిస్తామని పార్టీ వర్గాలు తెలిపాయి.




## మిథున్ రెడ్డి ఎంపీ సభ్యత్వం రద్దు చేయాలి: బొండా ఉమ

- **పుంగనూరు ఘటనపై వైసీపీని టార్గెట్ చేసిన టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ**
- **కుట్ర ప్రకారమే దాడులు చేసి నామినేషన్లను అడ్డుకుంటున్నారని ఆరోపణ**
- **టెర్రర్ చట్టం కింద కేసులు పెట్టాలని డిమాండ్**

పుంగనూరులో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జరిగిన హింసపై టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ తీవ్రస్థాయిలో స్పందించారు. దాడులు, బెదిరింపులతో నామినేషన్ల ప్రక్రియను అడ్డుకునేందుకు వైసీపీ కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు. ఏకగ్రీవాలను నిరోధించేందుకు హింసను ఆశ్రయించడం వైసీపీకి అలవాటేనని, పుంగనూరులో అదే పునరావృతం చేశారని విమర్శించారు. ఒక్క నామినేషన్ కోసం



వందలాది మంది ఎందుకు వచ్చారని బొండా ఉమ ప్రశ్నించారు. కార్లలో కత్తులు, కర్రలు, రాళ్లు తీసుకువచ్చి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని మండిపడ్డారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి హింసనే నమ్ముకున్నారని, కూటమి ప్రభుత్వంలోనూ తమ దాడులు కొనసాగుతాయనే సందేశం పంపారని ధ్వజమెత్తారు. మిథున్ రెడ్డి ఎంపీ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిపై టెర్రర్ చట్టం (టాడా) కింద కేసులు నమోదు చేయాలని కోరారు. బెదిరింపులకు పాల్పడే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఉమ హెచ్చరించారు. స్థానిక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, పుంగనూరులో నామినేషన్ కేంద్రం వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఎంపీ మిథున్ రెడ్డి భారీ కాన్వాయ్‌తో రావడమే ఘర్షణలకు కారణమైందని పోలీసు వర్గాలు అధికారికంగా తెలిపిన విషయం తెలిసిందే. అయితే, తమ అభ్యర్థులు నామినేషన్ వేయకుండా టీడీపీనే కుట్రపూరితంగా దాడి చేసిందని వైసీపీ ఆరోపిస్తోంది. ఈ ఘటనలపై ఇరు పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి.



## కాలువలోకి దూసుకెళ్లిన బస్సు.. 8 మంది మృతి

రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఢిల్లీ ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రయాణికులతో వెళ్తున్న ఓ మినీ బస్సు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. కోటా (kota) జిల్లాలో శనివారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికులంతా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు. వీరు భోపాల్ నుంచి రాజస్థాన్‌లోని ఖాటు శ్యామ్ ఆలయానికి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. ఇందుకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పొత్తు ధర్మంపై టీడీపీలో అసంతృప్తి... మంత్రి సంధ్యారాణి తీవ్ర ఆవేదన

- సాలూరు మున్సిపల్ చైర్మన్ పదవి జనసేనకు కేటాయింపు
- తీవ్ర ఆవేదనతో కన్నీళ్లు పెట్టుకున్న మంత్రి సంధ్యారాణి
- అధిష్ఠానం నిర్ణయాన్ని పునరాలోచించాలని అచ్చెన్నాయుడికి విజ్ఞప్తి
- పొత్తుల్లో త్యాగాలు తప్పవని సర్దిచెప్పిన అచ్చెన్నాయుడు



పొత్తులో భాగంగా సాలూరు మున్సిపాలిటీ చైర్మన్ పదవిని జనసేన పార్టీకి కేటాయించడంపై స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల తనకు అన్యాయం జరిగిందని ఆమె కన్నీటి పర్యంతమవడం తెలుగుదేశం పార్టీ శ్రేణులలో కలకలం రేపింది. శుక్రవారం సాలూరులో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పార్వతీపురం మన్యం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలోనే సంధ్యారాణి తన అసంతృప్తిని వెళ్లగక్కారు. ఈ సందర్భంగా ఆమె భావోద్వేగానికి గురవుతూ.. సుదీర్ఘ విరామం తర్వాత 2024 ఎన్నికల్లో సాలూరులో టీడీపీకి ప్రజలు ఘన విజయాన్ని అందించారని గుర్తుచేశారు. అటువంటి నియోజకవర్గంలో మున్సిపల్ చైర్మన్ పదవిని మిత్రపక్షానికి కేటాయించడం వల్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల్లో ఇప్పటికే రెండింటిని జనసేనకు కేటాయించిన నేపథ్యంలో, వెనుకబడిన ప్రాంతమైన సాలూరును కనీసం టీడీపీకే కేటాయించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎస్టీ అభ్యర్థిగా తన విజయం కోసం పార్టీ కార్యకర్తలు, బీసీ సామాజిక వర్గాలు అహర్నిశలు శ్రమించాయని, ఇప్పుడు ఈ నిర్ణయం వల్ల వారికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం తన నిర్ణయాన్ని పునరాలోచించేలా చొరవ తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడిని ఆమె కోరారు. ఈ క్రమంలో స్థానిక నాయకులకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించిన మంత్రి అచ్చెన్నాయుడు.. పొత్తు ధర్మంలో భాగంగా కొన్ని త్యాగాలు తప్పవని, అందరికీ పదవుల కేటాయింపు సాధ్యపడదని స్పష్టం చేశారు. అధిష్ఠానం నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని చెబుతూనే, తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించాలని సంధ్యారాణి మరోసారి కోరారు.



## సీఆర్పీఎఫ్ జవాన్ల
# పదోన్నతులకు కీలక ప్రతిపాదన

సీఆర్పీఎఫ్ జవాన్లకు పదోన్నతుల జాప్యాన్ని నివారించేందుకు కీలక ప్రతిపాదన తెరపైకి వచ్చింది. 30 ఏళ్ల కిందట రద్దు చేసిన లాన్స్ నాయక్ , నాయక్ హోదాలను తిరిగి ప్రవేశపెట్టాలని ఉన్నతాధికారులు యోచిస్తున్నారు. ఈ ప్రతిపాదనపై సిబ్బంది అభిప్రాయాలు తెలుసుకోవాలని సీఆర్పీఎఫ్ ప్రధాన కార్యాలయం దేశవ్యాప్తంగా ఉన్న విభాగాలను ఆదేశించింది. రెండు రోజుల్లో సైనిక్ సమ్మేళనాలు నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలని సూచించింది. 1997లో కేంద్ర హోంశాఖ ఆదేశాలతో లాన్స్ నాయక్, నాయక్ హోదాలను రద్దు చేసి, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ హోదాల్లో విలీనం చేశారు. ఆర్మీలో మాత్రం అవి కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం 3.25 లక్షల మంది సిబ్బంది ఉన్న సీఆర్పీఎఫ్‌లో కానిస్టేబుళ్లకు తొలి పదోన్నతి వచ్చేందుకు సగటున 2225 ఏళ్లు పడుతోంది. కొత్త హోదాలు అమల్లోకి వస్తే హెడ్ కానిస్టేబుల్ స్థాయికి చేరకముందే మరో రెండు పదోన్నతులు రానున్నాయి. ఆర్మీలో నాలుగేళ్లు పూర్తి చేసుకున్న అగ్నివీరుల తొలి బ్యాచ్ ఈ ఏడాది చివరిలో పదవీ విరమణ చేయనుంది. వీరు కేంద్ర సాయుధ పోలీసు బలగాల్లో చేరేందుకు అర్హులు. అయితే నిర్ణీత గడువులో పదోన్నతులు కల్పిస్తేనే ఈ ప్రతిపాదనతో ప్రయోజనం ఉంటుందని మాజీ పారామిలటరీ సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి రణ్‌బీర్ సింగ్ తెలిపారు. కొత్త హోదాల వల్ల బెటాలియన్ క్రమశిక్షణ, విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఓ సీనియర్ కమాండెంట్ సూచించారు.

# బెజవాడలో దసరా సందడి.. మహాలక్ష్మి అలంకారంలో కనకదుర్గ

- ఇంద్రకీలాద్రికి భారీగా తరలివస్తున్న భక్తులు
- అమ్మవారి దర్శనానికి సుమారు మూడు గంటల సమయం
- ఈ సాయంత్రం దుర్గమ్మను దర్శించుకోనున్న మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్





విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజైన శనివారం కనకదుర్గమ్మ వారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఇంద్రకీలాద్రి జనసంద్రమైంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తడంతో ఆలయ పరిసరాలు, క్యూలైన్లన్నీ కిక్కిరిసిపోయాయి. ప్రస్తుతం అమ్మవారి దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు తాగునీరు సహా ఇతర కనీస సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఈ సాయంత్రం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ ఇంద్రకీలాద్రిని సందర్శించనున్నారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. ఆ తర్వాత పున్నమి ఘాట్‌లో నిర్వహించనున్న 'విజయవాడ ఉత్సవ్ 2.0' కార్యక్రమంలో ఆయన హాజరుకానున్నారు. దసరా ఉత్సవాల వేళ ఇంద్రకీలాద్రి పరిసరాల్లో ఆధ్యాత్మికతతో కూడిన పండుగ వాతావరణం సంతరించుకుంది.

# దుర్గాపూజ మండపంలో అపశ్రుతి.. 17 మంది మృతి!

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో సామూహిక దుర్గాపూజలో అపశ్రుతి చోటుచేసుకుంది. మండపం వద్ద జనం ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాట తరహా పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా.. మరికొందరు గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఆసుపత్రిలో 25 మంది చేరగా.. అందులో 17 మంది మృతి చెందినట్లు స్థానిక మీడియాలో వార్తలు వస్తున్నాయి. బాధితుల్లో ఎక్కువగా మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. నగరంలోని చోర్‌బగాన్ దుర్గాపూజ మండపం బయట వేచి ఉన్న జనం ఒక్కసారిగా ముందుకు దూసుకెళ్లారు. వర్షం కురుస్తున్న సమయంలో తోపులాట జరిగిందని, కొందరు రోడ్డుపై పడిపోవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి సువేందు అధికారి ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ ఘటనపై మాజీ సీఎం మమతా బెనర్జీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# జనవరి తిరుమల దర్శనం, గదుల కోటా షెడ్యూల్ విడుదల

- **అక్టోబర్ 19 నుంచి దశలవారీగా ఆన్‌లైన్‌లో టికెట్ల విడుదల**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం ఎదురుచూసే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక సమాచారం అందించింది. 2027 జనవరి నెలకు సంబంధించిన వివిధ దర్శనాలు, ఆర్జిత సేవలు, వసతి గదుల ఆన్‌లైన్ కోటాను విడుదల చేసేందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించింది. భక్తులు తమ ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకునేందుకు వీలుగా ఈ వివరాలను టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి కార్యాలయం శనివారం విడుదల చేసింది. అక్టోబర్ 19వ తేదీ నుంచి పలు తేదీల్లో దశలవారీగా ఈ టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నారు.

* **వివిధ సేవల టికెట్ల విడుదల షెడ్యూల్ ఇలా ఉంది..**

అక్టోబర్ 19 ఆర్జిత సేవా టికెట్లు (ఎలక్ట్రానిక్ డిప్): జనవరి నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవా టికెట్లకు ఎలక్ట్రానిక్ లక్కీ డిప్ ప్రక్రియ అక్టోబర్ 19న ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. భక్తులు అక్టోబర్ 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. లక్కీ డిప్‌లో టికెట్లు పొందిన భక్తులకు సమాచారం అందుతుంది. వారు అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు ఆన్‌లైన్‌లో రుసుము చెల్లించి టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.

అక్టోబర్ 22 ఇతర ఆర్జిత, వర్చువల్ సేవలు: ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలకు సంబంధించిన టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటికి సంబంధించిన దర్శన స్లాట్ల కోటాను అందుబాటులో ఉంచుతారు.

అక్టోబర్ 23 అంగప్రదక్షిణ, శ్రీవాణి, ప్రత్యేక దర్శన టోకెన్లు: ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేస్తారు. ఉదయం 11 గంటలకు: శ్రీవాణి ట్రస్టుకు విరాళాలు అందించిన భక్తుల కోసం ప్రత్యేక దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు (వయోవృద్ధులు), దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు శ్రీవారిని సులభంగా దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు.

అక్టోబర్ 24 ప్రత్యేక ప్రవేశ దర్శనం, వసతి గదులు: ఉదయం 10 గంటలకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటాను విడుదల చేస్తారు. ఇది అత్యంత డిమాండ్ ఉన్న దర్శనాల్లో ఒకటి కావడంతో భక్తులు త్వరగా బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలోని వసతి గదులకు సంబంధించిన కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఈ సేవలన్నింటినీ టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ttdevasthanams.ap.gov.in ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని టీటీడీ అధికారులు స్పష్టం చేశారు. నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనధికారిక వ్యక్తులను, ఏజెంట్లను ఆశ్రయించవద్దని సూచించారు. ప్రకటించిన తేదీలు, సమయాలను గమనించి, తమకు అవసరమైన టికెట్లను పొందాలని కోరారు.







# లియర్‌జెట్ 2023 క్రాష్ ఘటన.. పైలట్‌దే తప్పిదం



ఈ ఏడాది ప్రారంభంలో ఓ విమాన ప్రమాదంలో మహారాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ప్రమాదానికి గురైన విమానం వీఎస్‌ఆర్ సంస్థకు చెందిన లియర్ జెట్ 45 . ఈ మోడల్‌కే చెందిన లియర్‌జెట్ 2023లో కూడా క్రాష్‌ల్యాండ్ అయింది. భారీ వర్షం కారణంగా విశాఖపట్నం నుంచి ఆరుగురు ప్రయాణికులతో వస్తున్న విమానం ముంబయి విమానాశ్రయంలో కుప్పకూలి రెండు ముక్కలైంది. ఇందులోని వారు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో తాజాగా పలు కీలక విషయాలు వెల్లడించింది. ప్రతికూల వాతావరణం ఉన్న సమయంలో పరిస్థితులను ఎలా అంచనా వేయాలి?, ఏ విధంగా ల్యాండ్ చేయాలనే విషయాలపై పైలట్, ఇతర ఫ్లైట్ సిబ్బందికి సరైన శిక్షణ లేదని పేర్కొంది. పైలట్లు ప్రామాణిక కార్యాచరణ విధానాలను (SOPలు) పాటించకపోవడం, ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నించడం వల్లే కూలిపోయినట్లు తెలిపింది.

# అభిజీత్ దీప్కేకు షరతులతో కూడిన బెయిల్

సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు దిల్లీలోని న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. శుక్రవారం దిల్లీలో తిరంగా మార్చ్ కోసం కనాట్ ప్లేస్‌కు బయలుదేరిన అభిజీత్ దీప్కేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఇచ్చిన శాంతి హామీని ఉల్లంఘించారని ఆరోపిస్తూ శనివారం ఉదయం ఆయన్ను అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టగా.. విచారించిన న్యాయస్థానం ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.



## ఐఫోన్ 17కు డిమాండ్ దెబ్బ.. ఉత్పత్తిని తగ్గించిన యాపిల్..

భారత్‌లో ఐఫోన్ 17కు డిమాండ్ తగ్గడంతో దేశీయ మార్కెట్ కోసం ప్రామాణిక ఐఫోన్ 17 ఉత్పత్తిని తగ్గించాలని నిర్ణయించింది. గత నెలలో ధరలను 20 నుంచి 29 శాతం వరకు పెంచడంతో వినియోగదారుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ఈ మోడల్‌కు ఎగుమతి డిమాండ్ బలంగా ఉండడంతో తగ్గించిన దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతుల దిశగా మళ్లించనుంది. దీంతో మొత్తం ఉత్పత్తిపై పెద్దగా ప్రభావం ఉండదని సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా ఐఫోన్ 17 ప్రొ మోడళ్లతో పాటు ఇటీవల విడుదలైన ఐఫోన్ 18 మోడళ్లకు భారత్‌లో డిమాండ్ బలంగా ఉన్నట్లు మరో కంపెనీ ప్రతినిధి వెల్లడించారు. వినియోగదారుల డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తిని యాపిల్ నిరంతరం సర్దుబాటు చేస్తోందని పేర్కొన్నారు. గతేడాది కూడా ఐఫోన్ ఎయిర్ ఉత్పత్తిని తగ్గించినట్లు గుర్తుచేశారు.




## ఏడాదిలో 250 శాతం లాభం..

కృత్రిమ మేధ (ఏఐ) కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలకు పెరుగుతున్న డిమాండ్, రూ.1వేయి కోట్ల భారీ ఏఐ ఒప్పందం, సెప్టెంబర్ త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలు.. వెరసి ఈ2ఈ నెట్‌వర్క్స్ లిమిటెడ్ షేరులో భారీ ర్యాలీకి దోహదం చేశాయి. గతేడాది సుమారు 50 శాతం విలువ కోల్పోయిన ఈ కంపెనీ షేరు, ఈ ఏడాదిలో అనూహ్యంగా పుంజుకుంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లో నమోదైన ఈ క్లౌడ్ కంప్యూటింగ్ సంస్థ షేరు ఏడాది ఆరంభంలో రూ.199 వద్ద ఉండగా, ప్రస్తుతం రూ.694 స్థాయికి చేరింది. దీంతో సుమారు 249.14 శాతం లాభాన్ని నమోదు చేసింది. ఈ2ఈ నెట్‌వర్క్స్ షేరు పెరుగుదలకు ప్రధాన కారణాల్లో భారతీయ సావరిన్ ఏఐ కంపెనీతో కుదుర్చుకున్న భారీ ఒప్పందం ఒకటి. పన్నులు మినహాయించి సుమారు రూ.1వేయి కోట్ల విలువైన ఈ ఒప్పందానికి సంబంధించి కంపెనీ సెప్టెంబర్ త్రైమాసికంలో బైండింగ్ టర్మ్ షీట్‌పై సంతకం చేసింది.




## రష్యాపై ఆంక్షలు ఎత్తివేసిన ట్రంప్.. భారత్‌కు భారీ ఊరట!

చమురు కొనుగోళ్ల విషయంలో భారత్‌కు భారీ ఊరట లభించింది. రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్న దేశాలపై సుంకాలు విధించే చట్టంలోని పలు ఆంక్షలు, సుంకాలను ఎత్తివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన నివేదికను కాంగ్రెస్ సమర్పించినట్లు చెప్పారు. ఉక్రెయిన్‌పై యుద్ధానికి రష్యాకు అందుతున్న ఆర్థిక వనరులను తగ్గించాలనే లక్ష్యంతో చేసిన చట్టాన్ని అమెరికా కాంగ్రెస్ ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ చట్టంపై సెప్టెంబర్ 18న ట్రంప్ సంతకం కూడా చేశారు. ఈ సుంకాల అమలుకు సరిగ్గా ఒక రోజు ముందే ట్రంప్ మినహాయింపులు కల్పించారు.

# ఇండియాలో హై స్పీడ్ ఇంటర్నెట్ ఇస్తాం

- రిలయన్స్ కు బదులిచ్చిన స్టార్ లింక్

**భారత్‌లో హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ ప్రకటించింది. దేశంలో అవసరమైన ప్రభుత్వ అనుమతులు పొందడంతోపాటు, ప్రత్యేక మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. భారత నియంత్రణ సంస్థలు, పరిశ్రమలు, టెలికాం ఆపరేటర్లతో కలిసి ఐదేళ్లకు పైగా పనిచేసినట్లు పేర్కొంది. శాటిలైట్ కమ్యూనికేషన్ల రంగంలో పోటీపై రిలయన్స్ ఇండస్ట్రీస్ చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ స్టార్‌లింక్ ఈ ప్రకటన చేసింది. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ పోస్టును ట్యాగ్ చేస్తూ స్టార్‌లింక్ తన అభిప్రాయాన్ని వెల్లడించింది.**




భారత్‌లోని వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను అందించేందుకు తమ నెట్‌వర్క్ సిద్ధంగా ఉందని స్టార్‌లింక్ తెలిపింది. భారతీయ వినియోగదారుల ఇంటర్నెట్ ట్రాఫిక్‌ను సురక్షితంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థలు, గేట్‌వేలు, ఇతర మౌలిక సదుపాయాలను దేశంలోనే ఏర్పాటు చేసినట్లు వివరించింది. వీటన్నింటికీ అవసరమైన ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని స్పష్టం చేసింది. కాగా శాటిలైట్ కమ్యూనికేషన్ల రంగంలో పోటీని స్వాగతిస్తున్నామని రిలయన్స్ ఇండస్ట్రీస్ తాజాగా ప్రకటించింది. అయితే, స్టార్‌లింక్‌తో సహా ఈ రంగంలో పనిచేసే ప్రతి సంస్థ భారత చట్టాలు, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని స్పష్టం చేసింది. పోటీకి తాము ఎప్పుడూ భయపడలేదని, వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించే సంస్థ ఏదో నిర్ణయించడానికి పోటీ ఒక సరైన పరీక్ష అని పేర్కొంది. భారత్‌లో శాటిలైట్ కమ్యూనికేషన్ల రంగంలో స్టార్‌లింక్, రిలయన్స్‌కు చెందిన జియో శాట్‌కామ్, భారతి ఎయిర్‌టెల్ మద్దతున్న యూటెల్‌శాట్ వన్‌వెబ్ సంస్థలు అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నాయి. అమెజాన్‌కు చెందిన ప్రాజెక్ట్ కైపర్ కూడా భారత మార్కెట్‌పై ఆసక్తి వ్యక్తం చేసింది. ఈ మూడు సంస్థలకు శాటిలైట్ కమ్యూనికేషన్ల లైసెన్సులు లభించాయని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా గతంలో వెల్లడించారు.

**మాకూ అనుమతులు రావల్సి ఉంది: జియో**

రిలయన్స్‌కు చెందిన జియో 2016లో భారత టెలికాం మార్కెట్‌లోకి ప్రవేశించినప్పుడు ఒక్క వినియోగదారుడు కూడా లేడని, ప్రస్తుతం దాదాపు 53 కోట్ల మందికి పైగా వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించిందని ఆ సంస్థ తెలిపింది. సరసమైన ధరలకు డేటా సేవలు, డిజిటల్ మౌలిక సదుపాయాలను అందిస్తూ అభివృద్ధి సాధించినట్లు వెల్లడించింది. తమ జియో శాటిలైట్ సేవలకు కూడా ఇంకా కొన్ని అనుమతులు రావాల్సి ఉందని వెల్లడించింది.



# వచ్చే వారం రెండు భారీ ఐపీఓలు

- రూ.31,663 కోట్ల సమీకరణ..

**వచ్చే వారం ప్రైమరీ మార్కెట్‌లో రెండు ప్రధాన కంపెనీలు తమ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)ల ద్వారా మొత్తం రూ.31,663 కోట్లను సమీకరించేందుకు సిద్ధమయ్యాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్, పారాస్ హెల్త్‌కేర్ సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ రెండు కంపెనీల ఐపీఓలు అక్టోబర్ 21న ప్రారంభమై అక్టోబర్ 23న ముగియనున్నాయి. మరోవైపు, వచ్చే వారం పలు కంపెనీల షేర్లు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ), బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)ల్లో లిస్ట్ కానున్నాయి.**

రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన డిజిటల్, టెలికాం విభాగమైన జియో ప్లాట్‌ఫామ్స్ అక్టోబర్ 21న దేశంలోనే అతిపెద్ద ఐపీఓను ప్రారంభించనుంది. అక్టోబర్ 23 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అవకాశం ఉంటుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1,065 నుంచి రూ.1,119గా నిర్ణయించారు. తాజా షేర్ల జారీ ద్వారా 27 కోట్ల షేర్లను విక్రయించి రూ.30,213 కోట్లను సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. పారాస్ హెల్త్‌కేర్ సంస్థ రూ.1,450 కోట్ల విలువైన ఐపీఓను తీసుకురానుంది. ఈ ఇష్యూ అక్టోబర్ 21న ప్రారంభమై అక్టోబర్ 23న ముగియనుంది. ఒక్కో షేరు ధరను రూ.660 నుంచి రూ.693 మధ్య నిర్ణయించారు.



## హ్యుందాయ్ కార్ల భారీ రీకాల్..

- అగ్ని ప్రమాద ముప్పు..

**అమెరికాలో అగ్ని ప్రమాద ముప్పు కారణంగా 94,622 కార్లను వెనక్కి పిలుస్తున్నట్లు హ్యుందాయ్ ప్రకటించింది. వాహనాలు పార్క్ చేసిన సమయంలో లేదా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మంటలు చెలరేగే ప్రమాదం ఉందని అమెరికా ఆటోమొబైల్ భద్రతా నియంత్రణ సంస్థ వెల్లడించింది. హ్యుందాయ్ మోటార్ అమెరికా సంస్థకు చెందిన 94,622 వాహనాల్లో ముందు వైపు పవర్ సీట్లకు సంబంధించిన మోటార్లు అధికంగా వేడెక్కే అవకాశం ఉందని అమెరికా జాతీయ రహదారి ట్రాఫిక్ భద్రతా పరిపాలనా సంస్థ (ఎన్‌హెచ్‌టీఎస్ఏ) తెలిపింది.**

# మీ ఫామ్‌లను కూడా నింపుతుంది

- చాట్ జీపీటీలో కొత్త ఫీచర్..

**గూగుల్ క్రోమ్ బ్రౌజర్‌లో చాట్‌జీపీటీ మరింత క్రియాశీలకంగా మారుతోంది. బ్రౌజర్‌లో తెరిచి ఉన్న సమాచారాన్ని చదవడమే కాకుండా, వినియోగదారుల తరఫున వివిధ పనులను కూడా పూర్తి చేసేలా తన ఏఐ అసిస్టెంట్‌లో కొత్త ఫీచర్లను ఓపెన్‌ఏఐ ప్రకటించింది. ఫామ్‌లను నింపడం నుంచి సందేశాలను పంపడం వరకు పలు పనులను చాట్‌జీపీటీ నిర్వహిస్తుందని సంస్థ వెల్లడించింది. క్రోమ్‌ను ఉపయోగించే ప్రతి ఒక్కరికీ కంప్యూటర్‌ను స్వయంగా వినియోగించే సామర్థ్యాన్ని అందిస్తున్నామని పేర్కొంది.**




వినియోగదారులు ఉపయోగించే చాట్‌జీపీటీ మోడ్‌ను బట్టి ఈ ఫీచర్లు పనిచేస్తాయి. చాట్ మోడ్‌లో బ్రౌజర్‌లో తెరిచి ఉన్న అన్ని ట్యాబ్‌లలోని సమాచారాన్ని పరిశీలించి, అవసరమైన వివరాలను ఒకచోట చేర్చి మరింత ఉపయోగకరమైన సమాధానాలను అందిస్తుంది. వర్క్ మోడ్‌లో ఈ సామర్థ్యాలు మరింత విస్తృతంగా ఉంటాయి. క్రోమ్ ట్యాబ్‌లను నియంత్రిస్తూ సందేశాలు పంపడం, ఫామ్‌లను నింపడం, ఫైళ్లను డౌన్‌లోడ్ చేయడం వంటి పనులను చాట్‌జీపీటీ పూర్తి చేస్తుంది. బ్రౌజర్‌లో అనేక ట్యాబ్‌లు తెరిచి ఉన్నప్పుడు వాటిని క్రమబద్ధీకరించడం, సంబంధిత ట్యాబ్‌లను గ్రూపులుగా విభజించడం ద్వారా బ్రౌజర్‌ను సులభంగా నిర్వహించుకునే సదుపాయాన్ని అందిస్తోంది.

**క్రోమ్ ట్యాబ్‌లకు యాక్సెస్..**

క్రోమ్ ట్యాబ్‌లో చాట్‌జీపీటీని ఉపయోగించే అనుభవాన్ని కూడా ఓపెన్‌ఏఐ మెరుగుపరిచింది. ఇకపై వినియోగదారులు తమ చాట్‌జీపీటీ చాట్ హిస్టరీ మొత్తాన్ని యాక్సెస్ చేయవచ్చు. వెబ్‌సైట్‌ను బ్రౌజ్ చేస్తూనే చాట్ లేదా వర్క్ మోడ్‌లను పక్కపక్కనే ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. వినియోగదారులు చాట్‌జీపీటీతో ఏయే పనులు చేయించుకోవచ్చో ఓపెన్‌ఏఐ పలు ఉదాహరణలను వెల్లడించింది. వినియోగదారులు తమ బ్రౌజర్‌లో తెరిచి ఉన్న సమాచారాన్ని ఏఐ అసిస్టెంట్ యాక్సెస్ చేసేందుకు అనుమతించాల్సి ఉంటుంది. వర్క్ మోడ్‌లో వినియోగదారుల తరఫున పనులు చేసే సామర్థ్యం కూడా దీనికి ఉంటుంది. ఒక ఈవెంట్ వివరాల ఆధారంగా రిజిస్ట్రేషన్ ఫామ్‌ను నింపాలని, అయితే దానిని సబ్మిట్ చేయడానికి ముందు ఆగిపోవాలని చాట్‌జీపీటీని అడగవచ్చని సంస్థ సూచించింది. దీంతో చివరిగా సబ్మిట్ చేసే నిర్ణయం వినియోగదారుడి చేతిలోనే ఉంటుంది.

# దిగ్గజ సంగీత దర్శకుడు దేవా కన్నుమూత

## 400 సినిమాలకు స్వరకర్తగా

**దక్షిణాది సినీ పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. దిగ్గజ సంగీత దర్శకుడు దేవా (75) గుండెపోటుతో శనివారం చెన్నైలో కన్నుమూశారు. తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో కలిపి నాలుగు వందలకుపైగా సినిమాలకు సంగీతం అందించారు దేవా. రజనీకాంత్, చిరంజీవి, కమల్‌హాసన్ పవన్ కళ్యాణ్ వంటి సూపర్ స్టార్లతో కలిసి పనిచేశారు.**



**ఇళయరాజా గురువు...**

దేవా అసలు పేరు దేవనేశన్ చొక్కలింగం. 1950లో చెన్నైలో జన్మించారు. దేవా మ్యూజిక్ జర్నీ దూరదర్శన్‌తో మొదలైంది. టీవీ సీరియల్స్, షోలకు సంగీతం అందించారు. ఇళయరాజాకు గురువైన ధనరాజ్ వద్దే దేవా కూడా సంగీత పాఠాలు నేర్చుకున్నారు. 1986లో వచ్చిన మాట్టుకర మన్నారా మూవీతో మ్యూజిక్ డైరెక్టర్‌గా ఆయన జర్నీ మొదలైంది. వైగసి పొరందాసు సినిమాతో తొలి విజయాన్ని అందుకున్నారు. లవ్‌స్టోరీగా తెరకెక్కిన ఈ సినిమాతో తమిళనాట దేవా పేరు మారుమోగింది. 1992లో రజనీకాంత్ హీరోగా నటించిన అన్నామలై దేవా సినీ ప్రయాణాన్ని మలుపుతిప్పింది. రజనీకాంత్ కెరీర్‌లో బ్లాక్‌బస్టర్లుగా బాషా, అరుణాచలం విజయాల్లో దేవా మ్యూజిక్ పాత్ర కూడా ఉంది.

**తెలుగులోనూ...**

మ్యూజిక్ డైరెక్టర్‌గా దేవా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడే. చిరంజీవి మాస్టర్, పవన్ కళ్యాణ్ తొలి ప్రేమతో పాటు పలు విజయవంతమైన సినిమాలకు సంగీత దర్శకుడిగా పనిచేశారు. ఈ సినిమాల్లో మెలోడీ ప్రధానంగా దేవా అందించిన పాటలు పెద్ద హిట్టయ్యాయి. టాలీవుడ్ లో ఆటోడ్రైవర్, గ్రీకువీరుడు, కలుసుకోవాలని, నాగ, నాయుడమ్మ, విజయదశమితో పాటు సంగీత దర్శకుడిగా చాలానే సినిమాలు చేశారు దేవా. ప్రేమలేఖ వంటి డబ్బింగ్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించారు. రజనీకాంత్ ఇంట్రడక్షన్ కోసం ఇప్పటికీ దేవా మ్యూజిక్‌నే సినిమాల్లో వాడుతున్నారు.




**ఏఆర్ రెహమాన్‌తో పోటీ...**

ఇళయరాజా, ఏఆర్ రెహమాన్ వంటి దిగ్గజ సంగీత దర్శకులతో పోటీని తట్టుకొని తమిళ సినీ పరిశ్రమలో తనదైన ముద్రవేశారు దేవా. ఒకానొక దశలో వారికి గట్టి పోటీ ఇచ్చారు. 1996లో ఒకే ఏడాది 36 సినిమాల కు సంగీతం అందించి రికార్డ్ క్రియేట్ చేశారు. గానా అనే చెన్నై జానపద శైలిని సినిమా రంగానికి పరిచయం చేసింది దేవానే. దేవా కుటుంబం మొత్తం సంగీతకళకే పరిమితమైంది. దేవా తనయుడు శ్రీకాంత్ దేవాతో పాటు సోదరులు సబేష్ – మురళి పలు తమిళ, తెలుగు సినిమాలకు మ్యూజిక్ డైరెక్టర్లుగా పనిచేశారు. మేనల్లుడు జై తమిళంలో హీరోగా కొనసాగుతోన్నారు.



**దేవా తెలుగు సూపర్ హిట్ సాంగ్స్**

స్టైలు స్టైలురా (బాషా)
బాషా చూడూ (బాషా)
తమ్ముడూ.. అరే తమ్ముడూ (మాస్టర్)
ఏప్రిల్ మాసంలో (వాలి)
సోనా సోనా (వాలి)
ఈ మనసే ( తొలి ప్రేమ)
ఏమి సోదరా (తొలి ప్రేమ)
గగనానికి ఉదయం ఒకటే (తొలి ప్రేమ)
తిలోత్తమా (మాస్టర్)
చందమామ (ఆటో డ్రైవర్)

## ఓటీటీలోకి నాని ప్యారడైజ్



నాని హీరోగా నటించిన ది ప్యారడైజ్ మూవీ నెగెటివ్ టాక్‌తో సూపర్ హిట్‌గా నిలిచింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్‌గా నటించింది. కీర్తి సురేష్ ఓ స్పెషల్ సాంగ్ చేసింది. తాజాగా ప్యారడైజ్ మూవీ ఓటీటీలోకి వస్తోంది. అక్టోబర్ 22 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ప్యారడైజ్ స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల అవుతోంది. థియేట్రి కల్ వెర్షన్‌తో పోలిస్తే ఓటీటీలో కొన్ని మార్పులతో ఈ సినిమా రిలీజ్ కానున్నట్లు సమాచారం. కొన్ని కొత్త సీన్లతో పాటు ఓ పాటను యాడ్ చేయనున్నట్లు వార్తలొస్తున్నాయి.



## కీర్తి సురేష్ డబుల్ ట్రీట్

బర్త్‌డే సందర్భంగా అభిమానులకు కీర్తి సురేష్ డబుల్ ట్రీట్ ఇచ్చింది. టాలీవుడ్ మల్టీ స్టారర్ మూవీ జనవరి 12 విడుదల నుంచి ఆమె ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. బాలీవుడ్ వెబ్‌సిరీస్ అక్క టీజర్ కూడా విడుదలచేశారు. తెలుగు మూవీలో క్లాస్ లుక్‌లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ హిందీ వెబ్‌సిరీస్‌లో మాస్ రోల్‌లో అదరగొట్టింది. వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతోన్న జనవరి 12 విడుదల వచ్చే సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతుంది. ఈ పోస్టర్‌లో ట్రాక్టర్ నడుపుతూ కీర్తి సురేష్ కనిపిస్తోంది. తలపాగా చుట్టుకొని కళ్లద్దాలు పెట్టుకొని లంగా ఓణీలో కీర్తి సురేష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. కీర్తి సురేష్ బాలీవుడ్‌లో అక్క పేరుతో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ వెబ్‌సిరీస్ చేస్తోంది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సిరీస్ అక్టోబర్ 30 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతుంది. ధర్మరాజ్ శెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. అక్క వెబ్‌సిరీస్ టీజర్ శనివారం రిలీజైంది. ఇందులో భవానీ అనే కరుడుగట్టిన లేడీ గ్యాంగ్‌స్టర్‌గా మాస్ రోల్‌లో కీర్తి సురేష్ అదరగొట్టింది. ఆమె లుక్, మ్యానరిజమ్స్ డిఫరెంట్ గా ఉన్నాయి.



## కల నెరవేరిన మరునాడే హఠాన్మరణం



మలయాళ వెబ్‌సిరీస్ కప్పిస్క్వాడ్ విడుదలతో దర్శకుడిగా తన పేరు స్క్రీన్‌పై చూసుకోవాలనే ఎన్నో ఏళ్ల బేల్‌రాజ్ కల నెరవేరింది. కానీ అంతలోనే విషాదం చోటుచేసుకుంది. గుండెపోటుతో ఈ దర్శకుడు హఠాన్మరణం చెందారు. కొచ్చిలోని ఓ హోటల్ రూమ్‌లో అపస్మారక స్థితిలో ఉన్న ఆయన్ని సిబ్బంది హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే గుండెపోటుతో కన్నుమూసినట్లు డాక్టర్లు ప్రకటించారు. 27 ఏళ్ల చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించడంతో మలయాళ సినీ వర్గాలు దిగ్భ్రాంతికి లోనయ్యాయి. బేల్‌రాజ్‌కు నెల రోజుల క్రితమే వివాహమైనట్లు తెలిసింది.

## జైలర్ 2 డైరెక్టర్‌తో ఎన్టీఆర్ పాన్ ఇండియన్ మూవీ



జైలర్ దర్శకుడు నెల్సన్‌తో యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఓ సినిమా చేయబోతున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో చాలా కాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ రూమర్లను నిజం చేస్తూ ఎన్టీఆర్, నెల్సన్ సినిమాను నిర్మాత సూర్యదేవర నాగవంశీ అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ సినిమాకు రాక్ అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. భుజం గాయం కారణంగా మూడు నెలల పాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చిన యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇటీవలే తిరిగి డ్రాగన్ సెట్స్‌లో ఇటీవలే ఎన్టీఆర్‌ను కలిసిన నెల్సన్ కథను వినిపించినట్లు సమాచారం. యాక్షన్, కామెడీ సినిమా చేసి చాలా కాలం కావడంతో యంగ్ టైగర్ కూడా ఈ సినిమాకు ఓకే చెప్పాడని అంటున్నారు.